# బ్రిడ్జి కోర్స్ - తెలుగు

## 9వ తరగతి నుండి 10వ తరగతికి




GSR INFO - www.gsrmaths.in
www.apbadi.net

# 9వ తరగతి నుండి 10వ తరగతికి బ్రిడ్జి కోర్స్ - తెలుగు

| S. No | Date | Period | Topic |
|---|---|---|---|
| 1 | 13-03-2026 | Period 1 | పూర్తి సిలబస్ విశ్లేషణ; SSC పరీక్ష విధానం, బ్లూప్రింట్ పై అవగాహన |
| 2 | 16-03-2026 | Period 1 | పాఠం: ప్రత్యక్ష దైవాలు – చదవండి, ఆలోచించి చెప్పండి, ఉద్దేశం, కవి పరిచయం, ప్రక్రియ, నేపథ్యం |
| 3 | 17-03-2026 | Period 1 | ప్రత్యక్ష దైవాలు – అంశం 1–4 పద్యాలు బోధన వివరణ |
| 4 | 18-03-2026 | Period 1 | ప్రత్యక్ష దైవాలు – అంశం 5–8 పద్యాలు బోధన వివరణ |
| 5 | 21-03-2026 | Period 6 | ప్రత్యక్ష దైవాలు – అంశం 9–14 పద్యాలు బోధన వివరణ |
| 6 | 23-03-2026 | Period 1 | ప్రత్యక్ష దైవాలు – అవగాహన, ప్రతిస్పందనలోని అభ్యాసాల సాధన |
| 7 | 24-03-2026 | Period 1 | ప్రత్యక్ష దైవాలు – వ్యక్తీకరణ, సృజనాత్మకతలోని అభ్యాసాల సాధన |
| 8 | 25-03-2026 | Period 1 | ప్రత్యక్ష దైవాలు – భాషాంశాలు, పదజాలం |
| 9 | 26-03-2026 | Period 1 | ప్రత్యక్ష దైవాలు – వ్యాకరణాంశాలు |
| 10 | 28-03-2026 | Period 1 | ప్రత్యక్ష దైవాలు – పూర్తి పాఠ్యాంశంపై పునర్విమర్శ |
| 11 | 28-03-2026 | Period 6 | ప్రత్యక్ష దైవాలు – పాఠ్యాంశంపై లఘు పరీక్ష |
| 12 | 30-03-2026 | Period 1 | బతుకుగంప – పాఠ్యాంశ చర్చ: చదవండి, చర్చించండి, ఉద్దేశం, రచయిత్రి పరిచయం |
| 13 | 31-03-2026 | Period 1 | బతుకుగంప – పాఠ్యాంశ బోధన |
| 14 | 01-04-2026 | Period 1 | బతుకుగంప – బోధన వివరణ |
| 15 | 02-04-2026 | Period 1 | బతుకుగంప – అవగాహన, ప్రతిస్పందన అభ్యాసాలు |
| 16 | 04-04-2026 | Period 6 | బతుకుగంప – వ్యక్తీకరణ, సృజనాత్మకత |
| 17 | 06-04-2026 | Period 1 | బతుకుగంప – భాషాంశాలు, పదజాలం |



GSR INFO - www.gsrmaths.in www.apbadi.net

| S. No | Date | Period | Topic |
|---|---|---|---|
| 18 | 07-04-2026 | Period 1 | బతుకుగంప – వ్యాకరణాంశాలు |
| 19 | 08-04-2026 | Period 1 | బతుకుగంప – లఘు పరీక్ష |
| 20 | 09-04-2026 | Period 1 | రామాయణం – పరిచయం, ఉద్దేశ్యం, ప్రాశస్త్యం |
| 21 | 11-04-2026 | Period 6 | బాలకాండ – బోధన, వివరణ |
| 22 | 13-04-2026 | Period 1 | బాలకాండ – బోధన, వివరణ |
| 23 | 15-04-2026 | Period 1 | బాలకాండ – బోధన, వివరణ |
| 24 | 16-04-2026 | Period 1 | బాలకాండలోని ముఖ్యమైన పాత్ర స్వభావాలు |
| 25 | 18-04-2026 | Period 6 | వాక్యాలు – రకాలు (వివరణ) |
| 26 | 20-04-2026 | Period 1 | జాతీయాలు, పరిచిత గద్యాలు, పద్యాలపై చర్చ |
| 27 | 21-04-2026 | | ముగింపు పరీక్ష (మొత్తం అంశాలు) |
| 28 | 23-04-2026 | Period 1 | ముగింపు పరీక్ష ఫలితాల విశ్లేషణ – మార్గదర్శనం |



GSR INFO - www.gsrmaths.in www.apbadi.net

తొమ్మిదవ తరగతి ముగించుకుని, విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన పదవ తరగతిలోకి అడుగుపెడుతున్న విద్యార్థులకు "పదవ తరగతి" అనగానే ఒక చిన్నపాటి ఆందోళన కలగడం సహజం. ఈ భయాన్ని పోగొట్టి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు బ్రిడ్జి కోర్సును రూపొందించడమైనది.

ప్రణాళికాబద్ధమైన బోధన – స్పష్టమైన లక్ష్యం

ఈ 28 రోజుల ప్రయాణం విద్యార్థులను కేవలం పాఠ్యాంశాలకే పరిమితం చేయకుండా, పరీక్షా విధానంపై పూర్తి అవగాహన కల్పించేలా తీర్చిదిద్దబడింది.

- **మొదటి రోజు (ప్రారంభం) :** 10వ తరగతి పబ్లిక్ పరీక్షల బ్లూ ప్రింట్ మరియు సవరించిన ప్రశ్నపత్రం విధానంపై అవగాహనతో ఈ కోర్సు ప్రారంభమవుతుంది. దీనివల్ల విద్యార్థులకు ఏ అంశం నుండి ఎన్ని మార్కులు వస్తాయి, ఎలా చదవాలి అనే స్పష్టత వస్తుంది.
- **ముగింపు:** కోర్సు చివరలో నిర్వహించే ముగింపు పరీక్ష ద్వారా విద్యార్థులు తమ సామర్థ్యాన్ని అంచనా వేసుకునే అవకాశం ఉంటుంది.

## ముఖ్యమైన పాఠ్యాంశాల మేళవింపు

ఈ బ్రిడ్జి కోర్సులో భాగంగా 10వ తరగతికి పునాది వేసే మూడు ప్రధాన అంశాలను ఎంచుకోవడం జరిగింది :

- **ప్రత్యక్ష దైవాలు (మొదటి పాఠం) :** తల్లిదండ్రుల గొప్పతనాన్ని, వారి పట్ల ఉండవలసిన బాధ్యతను తెలియజేసే ఈ పాఠం విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందిస్తుంది.
- **బతుకు గంప (రెండవ పాఠం):** జీవిత పాఠాలను, సమాజంలోని స్థితిగతులను, మానవీయ సంబంధాలను అర్థం చేసుకునేలా ఈ పాఠం దోహదపడుతుంది.
- **బాలకాండము (ఉపవాచకం) :** రామాయణంలోని మొదటి ఘట్టమైన బాలకాండము ద్వారా రామాయణఔచిత్యం, భాషా పటిమతో పాటు, ఆదర్శవంతమైన గుణాలను విద్యార్థులు అలవర్చుకుంటారు.
- **వ్యాకరణాంశాలు :** పాఠ్యాంశంలో వచ్చే అన్ని వ్యాకరణాంశాలతో పాటు జాతీయాలు, వాక్యాలు– రకాలపై పూర్తి అవగాహన ఈ బ్రిడ్జి కోర్సులో అందించడం జరుగుతుంది.

## ఎందుకు ఈ బ్రిడ్జి కోర్సు?

- **భయానికి స్వస్తి :** పబ్లిక్ పరీక్షలు అంటే ఉండే భయాన్ని పోగొట్టి, నిర్భయంగా పరీక్షలు రాసేలా విద్యార్థులను సిద్ధం చేస్తుంది.
- **ముందస్తు అవగాహన :** 10వ తరగతి సిలబస్‌పై ఒక ప్రాథమిక అవగాహన కల్పించి, తరగతులు ప్రారంభమయ్యే నాటికి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది.
- **తెలుగు భాషపై పట్టు:** వ్యాకరణం, పద్యం, గద్య భాగాలపై పట్టు సాధించేలా ఈ 28 రోజుల షెడ్యూల్ దోహదపడుతుంది.

## ముగింపు:

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చేపట్టిన ఈ కార్యక్రమం, 10వ తరగతి విద్యార్థులు తెలుగులో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఒక బలమైన పునాదిగా నిలుస్తుంది.



GSR INFO - www.gsrmaths.in www.apbadi.net

# 9 వతరగతినుండి 10 వ తరగతికి వెళ్ళే విద్యార్థుల బ్రిడ్జ్ కోర్సు

## తెలుగు

**1వ రోజు : తేది.13.3.2026 – శుక్రవారం :**

1. పూర్తి సిలబస్ విశ్లేషణ
2. SSC పరీక్ష విధానం, బ్లూ ప్రింట్ పై అవగాహన :

**10 వ తరగతి తెలుగు ప్రశ్నాపత్ర విశ్లేషణ :**

ఈ 2025–2026 విద్యా సంవత్సరం మార్చిలో జరగనున్న 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రంలో మార్పులు, చేర్పులకు సంబంధించి విద్యా ప్రమాణాలు, విషయరూప, ప్రశ్నానురూప భారత్వ పట్టిక విశ్లేషణను పరిశీలిద్దాం!

**విద్యా ప్రమాణాలు – భారత్వ పట్టిక**

| క్ర.సం. | విద్యా ప్రమాణాలు | మార్కులు | శాతము |
|---|---|---|---|
| 1. | అవగాహన ప్రతిస్పందన | 24 | 24% |
| 2. | వ్యక్తీకరణ – సృజనాత్మకత | 44 | 44% |
| 3. | భాషాంశాలు | 32 | 32% |
| | **మొత్తం** | **100** | **100%** |

విద్యా ప్రమాణాలు, భారత్వ పట్టికను పరిశీలించినట్లైతే అవగాహన-ప్రతిస్పందనకు 24 మార్కులు, వ్యక్తీకరణ సృజనాత్మకతకు 44 మార్కులు, భాషాంశాలకు 32 మార్కులు. మొత్తం 100 మార్కులకు ప్రశ్న పత్రాన్ని రూపొందించడం జరిగింది.

**పాఠ్య భారత్వ పట్టిక / విషయరూప భారత్వ పట్టిక**

| క్ర.సం. | పాఠ్యాంశాలు/విషయం | మార్కులు | శాతము |
|---|---|---|---|
| 1. | పద్యభాగం | 20 | 20% |
| 2. | గద్యభాగం | 20 | 20% |
| 3. | ఉపవాచకం | 20 | 20% |
| 4. | పద్య, గద్య పాఠ్యాంశాల నుండి సృజనాత్మక ప్రశ్న | 08 | 8% |
| 5. | భాషాంశాలు | 32 | 32% |
| | **మొత్తం** | **100** | **100%** |



GSR INFO - www.gsrmaths.in www.apbadi.net

ఇందులో పద్య భాగం నుంచి 20 మార్కులు, గద్య భాగం నుంచి 20 మార్కులు (ఈ విద్యా సంవత్సరం నుంచి గద్య భాగ వ్యాసరూప ప్రశ్న), ఉపవాచకం రామాయణం నుండి 20 మార్కులు.

పద్య, గద్య పాఠ్యాంశాల నుంచి ఒక సృజనాత్మక ప్రశ్న 8 మార్కులకు ఇవ్వబడుతుంది.

అలాగే భాషాంశాలు 32 మార్కులకు ఇవ్వబడును.

తెలుగు ప్రశ్నపత్రంలో మూడు విభాగాలు ఉంటాయి.

1. అవగాహన ప్రతిస్పందన    2. వ్యక్తీకరణ – సృజనాత్మకత    3. భాషాంశాలు.

**విభాగం-1 : అవగాహన ప్రతిస్పందన :**

**1వ ప్రశ్న :** పరిచిత పద్యం-ప్రశ్నలు. ఇది పద్య పాఠ్యాంశాలలోని పరిచిత పద్యాలైన ఆటవెలది, తేటగీతి, కంద పద్యాల నుండి ఏవైనా రెండు పద్యాలను ఇస్తారు. అంతర్గత ఎంపిక ఉంటుంది. ఆ పద్యానికి తగిన ప్రశ్నలు 4 ఇవ్వబడును. వాటికి పూర్తి వాక్యరూపంలో సమాధానాలు రాయవలెను. అందులోని చివరి ప్రశ్నకు మాత్రం అర్థవంతమైన ప్రశ్నను తయారుచేయవలసి ఉంటుంది.

(**గమనిక :** సీస పద్యాలకు అనుబంధంగా ఉన్న చిన్న పద్యాలు ఇవ్వబడవు.)

**2వ ప్రశ్న :** పరిచిత గద్యం-ప్రశ్నలు. ఇది గద్య పాఠ్యాంశాల నుంచి ఒక గద్యమిచ్చి 4 ప్రశ్నలు ఇవ్వ బడతాయి. అంతర్గత ఎంపిక ఇవ్వబడదు. అడిగిన ప్రశ్నలకు పూర్తి వాక్యరూప సమాధానం ఇవ్వాలి. చివరి ప్రశ్నకు మాత్రం అర్థవంతమైన ప్రశ్నను తయారుచేయవలసి ఉంటుంది.

**3వ ప్రశ్న :** రామాయణ కాండముల గుర్తింపు. రామాయణం ఉపవాచకం లోని ఏవైనా నాలుగు కాండలు నుండి 4 వాక్యాలు ఇవ్వబడతాయి. అవి ఏ కాండముల నుండి గ్రహింప బడ్డాయో తెలుపవలెను. అంతర్గత ఎంపిక ఉండదు. సమాధానాలు పూర్తి వాక్య రూపంలో రాయాలి. ఒక కాండ నుండి రెండు వాక్యాలు ఇవ్వబడవు.

**విభాగం-2 : వ్యక్తీకరణ – సృజనాత్మకత :**

4వ ప్రశ్న నుండి 6 ప్రశ్న వరకు లఘురూప ప్రశ్నలు ఇవ్వబడతాయి. వీటికి ఒక్కొక్క ప్రశ్నకు 4 మార్కులు కేటాయించబడ్డాయి.

4వ ప్రశ్న కవి పరిచయం. ఇది పద్యభాగం నుండి మాత్రమే ఇవ్వబడును.

5వ ప్రశ్న నేపథ్యం /ప్రక్రియ. గద్య భాగం నుండి మాత్రమే ఈ ప్రశ్న ఇవ్వబడును.

6వ ప్రశ్న పాత్ర స్వభావం. ఉపవాచకం రామాయణం నుండి మాత్రమే ఇవ్వబడును.

7వ ప్రశ్న నుండి 10 వ ప్రశ్న వరకు వ్యాస రూప ప్రశ్నలు. వీటికి ఒక్కొక్క ప్రశ్నకు 8 మార్కులు కేటాయించబడ్డాయి.

7వ ప్రశ్న – పద్య భాగం నుండి మాత్రమే వ్యాసరూప ప్రశ్నలు ఇవ్వబడును. ఇందులో అంతర్గత ఎంపిక ద్వారా ఒకదానికిసమాధానం రాయవలెను.

8వ ప్రశ్న – గద్య భాగం నుండి మాత్రమే వ్యాసరూప ప్రశ్నలు ఇవ్వబడును. ఇందులో అంతర్గత ఎంపిక ద్వారా ఒకదానికి సమాధానం రాయవలెను. (ఇది నూతనంగా చేర్చబడింది.)

9వ ప్రశ్న – ఉపవాచక ప్రశ్న. రామాయణం నుండి మాత్రమే వ్యాసరూప ప్రశ్నలు ఇవ్వబడును. ఇందులో అంతర్గత ఎంపిక ద్వారా ఒకదానికి సమాధానం రాయవలెను.



GSR INFO - www.gsrmaths.in    www.apbadi.net

10 వ ప్రశ్న – పద్యభాగం నుండి ఒకటి, గద్య భాగం నుండి ఒకటి సృజనాత్మకత వ్యాసరూప ప్రశ్నలు ఇవ్వబడును. ఇందులో అంతర్గత ఎంపిక ద్వారా ఒకదానికి సమాధానం రాయవలెను. ఇందులో లేఖ, సంభాషణ, ప్రకటన, ఇంటర్వ్యూ, అభినందన పత్రం, కరపత్రం, వర్ణన, నినాదాలు మొదలైన ప్రశ్నలు ఇవ్వబడతాయి.

**విభాగం– 3 : భాషాంశాలు :**

11వ ప్రశ్న నుంచి 33వ ప్రశ్న వరకు ప్రశ్నలు ఇవ్వబడతాయి.

11వ ప్రశ్న అలంకారాన్ని గుర్తించి అలంకారం పేరు, లక్షణం రాయాలి. (లక్షణం రాయడం నూతనంగా చేర్చారు)

12వ ప్రశ్న గణ విభజన : ఇచ్చిన పద్య పాదానికి గురువులఘువులు గుర్తించి ఘన విభజన చేసి పద్యం పేరు రాయాలి. ఇవి ఉత్పలమాల, చంపకమాల, మత్తేభం, శార్దూలం వృత్త జాతి పద్యాల నుండి ఎంపిక చేసినవి మాత్రమే ఇస్తారు.

13వ ప్రశ్న ఇచ్చిన పదానికి అర్థం రాయడం మరియు అర్థం గుర్తించడం ఉంటాయి. పాఠంలోనివి, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వబడును.

14వ ప్రశ్న పర్యాయపదాలు రాయడం మరియు గుర్తించడం. పాఠంలోనివి, పదవిజ్ఞానం నుండి ఇవ్వబడును.

15వ ప్రశ్న వికృతి పదానికి ప్రకృతి రాయడం మరియు ప్రకృతి పదానికి వికృతిని గుర్తించడం. పాఠం లోనివి, పదవిజ్ఞానం లోనివి ఇవ్వబడును.

16వ ప్రశ్న నానార్థాలు రాయడం మరియు గుర్తించడం. పాఠంలోనివి, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వబడును.

17వ ప్రశ్న వ్యుత్పత్త్యర్థం రాయడం మరియు గుర్తించడం. పాఠంలోనివి, పదవిజ్ఞానంలోనివి ఇవ్వబడును.

18వ ప్రశ్న వాక్యంలోని జాతీయాన్ని గుర్తించడం. గుర్తించిన దానిని విడిగా రాయడం. పాఠంలోనివి మాత్రమే ఇవ్వబడును.

19వ ప్రశ్న ఇచ్చిన జాతీయానికి అర్థం / సందర్భం రాయడం. ఈ జాతీయం ఉపవాచకంలోనివి మాత్రమే ఇవ్వబడును.

20వ ప్రశ్న నుండి 24వ ప్రశ్న వరకు పాఠంలోనివి, పాఠ్యాంశం చివర ఉండేవి మాత్రమే ఇస్తారు.

20వ ప్రశ్న వాక్యంలో ఇచ్చిన సంధి పదాన్ని విడదీసి రాయడం.

21వ ప్రశ్న ఇచ్చిన సంధి పదాలను కలిపి రాయడం.

22వ ప్రశ్న ఇచ్చిన సంధి పదం ఏ సంధికి చెందినదో గుర్తించడం.

23వ ప్రశ్న సమాస పదానికి విగ్రహ వాక్యం రాయడం.

24వ ప్రశ్న ఇచ్చిన సమాస పదం ఏ సమాసానికి చెందినదో గుర్తించడం.

25వ ప్రశ్న సరైన ఆధునిక వచన రూపాన్ని గుర్తించడం. పద్య గద్యాలలోని ప్రాచీన గ్రాంధిక భాష వచనాలను, పద్య పాదాలను ఇవ్వవచ్చును. వాటికి సరి అయిన ఆధునిక వచ్చిన రూపాన్ని గుర్తించాలి.

26వ ప్రశ్న వ్యతిరేకార్థక వాక్యం రాయడం. ఏ పాఠం నుండైనా ఇవ్వవచ్చును. సొంతంగా కూడా ఇవ్వవచ్చును.

27వ ప్రశ్న సంశ్లిష్ట వాక్యం : ఇచ్చిన క్రియా పదాలలో అడిగిన దానిని గుర్తించడం. సంశ్లిష్ట వాక్యముకు చెందినటువంటి క్రియ పదాలను ఇవ్వవచ్చును. (శత్రర్థకం, క్త్వార్థకం, చేదర్థకం, అప్యర్థకం) ఏ పాఠం నుండైనా ఇవ్వవచ్చును. (ఈ ప్రశ్నను నూతనంగా చేర్చారు.)

28వ ప్రశ్న సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యంగా మార్చి రాయడం. సరి అయిన సామాన్య వాక్యాలను ఇవ్వాలి.



GSR INFO - www.gsrmaths.in www.apbadi.net

ఏ పాఠం నుండి అయినా ఇవ్వవచ్చును. సొంతంగా కూడా ఇవ్వవచ్చును.

29వ ప్రశ్న కర్తరి వాక్యానికి సరి అయిన కర్మణి వాక్యాన్ని గుర్తించడం. సరైన కర్తరి వాక్యాన్ని ఇవ్వాలి. ఏ పాఠం నుండి అయినా ఇవ్వవచ్చును. సొంతంగా కూడా ఇవ్వవచ్చును.

30వ ప్రశ్న ప్రత్యక్ష వాక్యాన్ని పరోక్ష వాక్యంగా మార్చి రాయడం. ఏ పాఠం నుండి అయినా ఇవ్వవచ్చును. సొంతంగా కూడా ఇవ్వవచ్చును. (ఈ ప్రశ్నను నూతనంగా చేర్చారు)

31,32, 33 ప్రశ్నలు - వాక్యాలు- రకాలు ఇవి ఏ పాఠం నుండైనా ఇవ్వవచ్చును సొంతంగా కూడా ఇవ్వవచ్చును.

31వ ప్రశ్న ఇచ్చిన వాక్యం ఏ రకమైన సామాన్య వాక్యము రాయడం.

32వ ప్రశ్న ఇచ్చిన వాక్యం ఏ రకమైన సామాన్య వాక్యము గుర్తించడం.

33వ ప్రశ్న ఇచ్చిన వాక్యం ఏ రకమైన సామాన్య వాక్యము రాయడం.

## 2వ రోజు 16.03.2026

**1. పాఠం : ప్రత్యక్ష దైవాలు అంశం : చదవండి - ఆలోచించి చెప్పండి, ఉద్దేశం, కవి పరిచయం, ప్రక్రియ, నేపథ్యం.**

(ఉపాధ్యాయులు పాఠాన్ని బోధించే ముందు తల్లిదండ్రుల ఆవశ్యకతను, వారికి సేవచేయడం ద్వారా వచ్చే పుణ్యమును గూర్చి, కథ, పద్యం, సన్నివేశముల ద్వారా బోధన చేయాలి. ఇతిహాసం గురించి, కవిత్రయం గురించి, ముఖ్యంగా కవిత్రయంలో తృతీయుడైనా భారతాన్ని మహాభారతంగా చేసిన ఆయన ఘనతను, వివరిస్తారు.)

కవి ఈపాఠాన్ని బోధించడానికి ప్రధాన ఉద్దేశ్యంఏమి : లోకంలో కంటికి కనిపించే దేవతలు అమ్మ, నాన్నలు వారిని ఎల్లప్పుడూ సేవించడమే ధర్మాలన్నిటిలో ఉత్తమ ధర్మం. ఆ ధర్మాన్ని అనుసరించాలని చెప్పడమే ఈ పాఠం యొక్క ఉద్దేశం.

ప్రత్యక్ష దైవాలు పాఠాన్ని బోధించే ముందు దీని నేపథ్యం ఏమిటి?

అరణ్యవాసంలో ఉన్న ధర్మరాజుతో మార్కండేయ మహర్షి కౌశికుని గాథను చెబుతాడు. కౌశికుని విద్యాభ్యాసం ముగిసినట్లు గురువు ప్రకటిస్తాడు. గృహస్త ఆశ్రమం స్వీకరించి తల్లిదండ్రులను సేవించమని చెబుతాడు. కానీ కౌశికుడు మరింత జ్ఞానార్జన చేసి సకల ధర్మాలను తెలుసుకోవాలని బయలుదేరుతాడు. ఒకనాడు మర్రిచెట్టు నీడలో కూర్చుని వేదాధ్యయనం చేస్తుంటాడు. చెట్టు పైన ఉన్న పక్షి ఆయన పైన రెట్ట వేస్తుంది. కోపంతో దాని వంక చూడగా అది కాలి బూడిదవుతుంది. ఆ తర్వాత మధ్యాహ్న సమయంలో ఒక ఇంటి ముందు నిలబడి భిక్షను కోరతాడు. ఆ ఇంటి ఇల్లాలు అదే సమయంలో ఇంటికి వచ్చిన భర్తను సేవిస్తూ ఉండడం వల్ల భిక్ష వేయడం ఆలస్యం అవుతుంది. నిర్లక్ష్యం చేసిందనే కోపంతో కౌశికుడు ఇల్లాలి వంక చూడగా "మహాత్మా! నేను చెట్టు పైన ఉన్న పక్షిని కాను, సన్యాసికింత కోపం తగదు". అని మంచి మాటలు చెప్పి ఇంకా ధర్మ సూక్ష్మాలను తెలుసుకోవాలని కోరిక ఉంటే మిథిలా నగరంలో నివసించే ధర్మ వ్యాధుని కలవమని చెబుతుంది. కౌశికుడు ధర్మ వ్యాధుని దగ్గరకు వెళ్తాడు. ఆ నేపథ్యంలోనిదే ఈ పాఠ్యాంశం.

**ప్రత్యక్ష దైవాలు : కవి పరిచయం**

| | | |
|---|---|---|
| కవి | : | ఎఱ్ఱన. |
| కాలం | : | 14వ శతాబ్దము. |
| జన్మస్థలము | : | నెల్లూరు జిల్లా కందుకూరు సమీపంలోని గుడ్లూరు గ్రామం (పాకనాడు సీమ). |


GSR INFO - www.gsrmaths.in www.apbadi.net

తల్లిదండ్రులు : పోతమ్మ, సూరనలు.

రచనలు : రామాయణము, హరివంశము, మహాభారతం అరణ్యపర్వశేషభాగం, నృసింహ పురాణం.

బిరుదులు : శంభుదాసుడు, ప్రబంధ పరమేశ్వరుడు.

విశేషాంశాలు : ఇతడు కవిత్రయంలో మూడవవాడు. ప్రోలయ వేమారెడ్డి ఆస్థాన కవి. ఇతని రచనా శైలిలో 'సూక్తి వైచిత్రి' పేరుగాంచింది.

**ఇతిహాస ప్రక్రియ :** ఇతిహాసం అంటే ఇలా జరిగింది అని అర్థం. ఇది ఒక కాలంలో ఒక రాజవంశానికో, ఒక జాతి కో సంబంధించిన చారిత్రక అంశం గల బృహద్రచన. ఇవి తొల్లిటి కథలు. ఇవి గ్రంథరూపంలోకి రాకముందు ఆశురూపంలో ఉండేవి. ఇతిహాసాలు చతుర్విధ పురుషార్థాలు, ఉపదేశాలు, పూర్వ వృత్తాంత కథలతో కూడి ఉంటాయి. ఇతిహాసాలలో కథా కథనానికి ప్రాధాన్యం ఉంటుంది. రామాయణ మహాభారతాలు ఇతిహాసాలు.

## 3వ రోజు 17.03.2026

**పాఠం : ప్రత్యక్ష దైవాలు: అంశం : 1 - 4 పద్యాలు బోధనా వివరణ.**

ఉపాధ్యాయులు పద్యాలను చక్కగా పూర్ణపద్ధతిలో బోధన చేస్తారు. విద్యార్థులతో చర్చిస్తారు. ఒక్కో పద్యాన్ని బోధిస్తున్నప్పుడు అన్నీ అంశాలను పరిపూర్ణంగా చర్చిస్తూ, భావం, ప్రస్పుట మయ్యేలా వివరణాత్మక బోధన చేస్తారు.

## 4వ రోజు 18.03.2026

**పాఠం : ప్రత్యక్ష దైవాలు : అంశం : 5 - 8 పద్యాలు బోధనా వివరణ :**

ఉపాధ్యాయులు పద్యాలను చక్కగా పూర్ణపద్ధతిలో బోధన చేస్తారు. విద్యార్థులతో చర్చిస్తారు.

## 5వ రోజు 21.03.2026 పాఠం :


**ప్రత్యక్ష దైవాలు : అంశం : 9 - 14 పద్యాలు బోధనా వివరణ :**

ఉపాధ్యాయులు పద్యాలను చక్కగా పూర్ణపద్ధతిలో బోధన చేస్తారు. విద్యార్థులతో చర్చిస్తారు.

## 6వ రోజు 23.03.2026 పాఠం :

**ప్రత్యక్ష దైవాలు : ఇవిచేయండి : అంశం : అవగాహన ప్రతిస్పందనలోని అభ్యాసాల సాధన.**

**పరిచిత పద్యాలు - ప్రశ్నలు. జవాబులు :**



1. **ఏ నిమ్మెయి నుత్తమ వి**
**జ్ఞానోన్నతి వడయుటకు నిజంబగు మూలం**
**బైనది గలదొక ధర్మము**
**భూనుత! యది నీకు దృష్టముగ నెఱిగింతున్.**

1. పై మాటలు ఎవరు ఎవరితో అన్నారు ? - పై మాటలు ధర్మవ్యాధుడు కౌశికునితో అన్నాడు.
2. విజ్ఞానోన్నతికి మూలమైన దేది ? - విజ్ఞానోన్నతికి మూలమైనది ధర్మం
3. ధర్మాన్ని ఎలా తెలియజేస్తానన్నాడు? - ధర్మాన్ని కంటికి కనిపించేలా తెలియజేస్తానన్నాడు.



GSR INFO - www.gsrmaths.in www.apbadi.net

4. పై పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి? విజ్ఞానోన్నతి కలవారెవరు?

నమ్మిన ధర్మము వల్ల అతనికి ఏమి ఉపయోగం కలిగింది? పై పద్యంలోని సంబోధన ఏది? భూసుత అని ఎవరిని సంబోధించారు? పై పద్యం ఏ పాఠం లోనిది?



2. **జనని జనకుడు సద్గురుడు నలుదాత్మ**
**దనగ నియ్యేవురును నే గృహస్థు చేత**
**సుగతి వాంఛప్రసాదితులగుదురట్టి**
**వాడ సూవె ధర్మాత్ముండు వసుధమీద**

1. గృహస్థుడు ఎంతమందిని పూజించాలి? – గృహస్థుడు ఐదు మందిని పూజించాలి.
2. గృహస్థుడు ఎవరెవరిని పూజించాలి? – గృహస్థుడు తల్లి, తండ్రి, గురువు, అగ్ని, ఆత్మ అనే ఐదుగురిని పూజించాలి.
3. గృహస్థుని పూజలో మొదటి స్థానం ఎవరిది? – గృహస్థుని పూజలో మొదటి స్థానం తల్లిది.
4. పై పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి? – గృహస్థుడు కోరేది ఏది?

గృహస్థుడు ధర్మాత్ముడు ఎప్పుడవుతాడు? పై పద్యంలో మాటలు ఎవరు ఎవరితో అన్నారు? గృహస్థుడు ఎవరిని సంతోషపరచాలి? పైపద్యం ఏ పాఠంలోనిది?

3. **నీక వగచి వగచి నిర్భిన్న హృదయులై**
**విగతచక్షులైరి వినవె? వార**
**లరిగి యింక నైన నమ్ముదుసళ్ల యు**
**దగ్ర శోకవహ్ని నార్పవయ్య!**

1. పై పద్యంలో అంధులు ఎందుకయ్యారు? – ఏడ్చి ఏడ్చి అంధులయ్యారు.
2. అంధులైనవారు ఎవరు? – కౌశికుని తల్లిదండ్రులు అంధులయ్యారు.
3. దేనిని ఆర్పాలి ? – శోకమనే అగ్నిని ఆర్పాలి.
4. పై పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి?


– ఎవరి హృదయాలు ముక్కలయ్యాయి?

పై పద్యంలో ముదుసళ్లు అని ఎవరినన్నారు?

ముదుసళ్లు ఎవరి కోసం ఏడ్చారు?

పై పద్యములోని మాటలు ఎవరు ఎవరితో అన్నారు?

పై పద్యము ఏ పాఠంలోనిది?




4. **నీయధ్యయనమ్మును సుకృ**
**తాయాసము నిష్ఫలంబులై చను గురు సే**
**వాయుక్తి లేక తక్కిన**
**జేయుము నాపలుకు, మేలు సేకుఱు నీకున్.**



GSR INFO - www.gsrmaths.in www.apbadi.net

1. అధ్యయనము ఎప్పుడు నిష్ఫలమవుతుంది?

జ. అధ్యయనము తల్లిదండ్రులసేవలేకపోతేనిష్ఫలమౌతుంది.

2. పై పద్యములోని మాటలు ఎవరు ఎవరితో అన్నారు?

జ. పై పద్యం లోని మాటలు ధర్మవ్యాధుడు కౌశికునితో అన్నాడు.

3. అధ్యయనంతో పాటు ఇంకేమి నిష్ఫలామౌతాయి?

జ. అధ్యయనంతో పాటు పుణ్యం కోసం పడే శ్రమ నిష్ఫలమౌతుంది.

4. పై పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి?

జ. దేనివలన మేలు కలుగుతుంది?

పై పద్యంలో దేని గురించి చెప్పారు? పై పద్యం ఏ పాఠం లోనిది?

5. **ఇది యట్టిద నీ చెప్పిన**

**సదమలహితవాక్యభంగి సకలము వింటిన్ ;**

**వదలక యిమ్మెయినచరిం**

**చెద గురుజనములకు బ్రీతిజేసెద ననఘా!**

1. పై పద్యంలోని సంబోధన ఏది? – పై పద్యంలోని సంబోధన అనఘా.
2. ఎవరికి ప్రీతి చేస్తానన్నాడు? – తల్లిదండ్రులకు ప్రీతి చేస్తానన్నాడు.
3. పై పద్యంలోని మాటలు ఎవరు ఎవరితో అన్నారు?– పై పద్యంలోని మాటలు కౌశికుడు ధర్మవ్యాధునితో అన్నాడు.
4. పై పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి? – కౌశికుడు వేటిని విన్నాడు? ధర్మవ్యాధుడు చెప్పిన వాక్యాల పద్ధతి ఎలా ఉంది? పై పద్యంఏ పాఠ్య భాగంలో ఉన్నది?

6. **నాదైన భాగ్యవశమున**

**గాదే నీతోడి చెలిమి గలిగెం బరమా**

**హ్లాద మనస్కుడ నైతి శు**

**భోదయముల కెల్ల నింక యుక్తుడ నైతిన్.**

1. ఎవరితో స్నేహంకలగడం తన అదృష్టం అని కౌశికుడు అన్నాడు?

జ. ధర్మవ్యాధునితో స్నేహంకలగడం తన అదృష్టం అని కౌశికుడు అన్నాడు.

2. ధర్మవ్యాధుని స్నేహం కౌశికునికిఎటువంటి సంతోషాన్ని కలిగించింది?

జ. పరమానంద భరితమైన సంతోషాన్ని కలిగించింది.

3. ధర్మవ్యాధుడు దేనికి తగినవాడు అయ్యాడు?

జ. శుభోదయాలకు తగినవాడు అయ్యాడు.

4. పై పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి?

జ. పై మాటలు ఎవరు ఎవరితో అన్నారు? ఎవరెవరు స్నేహితులయ్యారు? స్నేహం వల్ల లాభమేమి?



GSR INFO - www.gsrmaths.in www.apbadi.net

7వ రోజు 24.03.2026

**పాఠం: ప్రత్యక్ష దైవాలు : అంశం : వ్యక్తీకరణ సృజనాత్మకతలోని ప్రశ్నలకు సమాధానాలు నోట్సులో రాయించుట.**

**ప్రశ్నలు - సమాధానాలు**

**1. "ప్రత్యక్ష దైవాలు" పాఠ్యభాగ సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి.**

**జ.** ఎఱ్ఱన రాసిన మహాభారతంలోని అరణ్య పర్వశేషంలో తల్లిదండ్రుల గొప్పతనం గురించి చెప్పబడింది. పతివ్రత అయిన ఇల్లాలు మరింత జ్ఞానార్జన కోసం ప్రయత్నిస్తున్న కౌశికుని ధర్మవ్యాధుని దగ్గరికి పంపుతుంది. కౌశికుడు ధర్మవ్యాధుని కలుస్తాడు. ధర్మవ్యాధుని జ్ఞానము, ప్రవర్తన చూసి కౌశికుడు ఆశ్చర్యపోతాడు. ధర్మవ్యాధుని మహాజ్ఞానిగా అభినందిస్తాడు. తాను జ్ఞానం పొందడానికి కారణం ధర్మమే చెప్పి ధర్మవ్యాధుడు కౌశికున్ని తన ఇంటికి తీసుకొని వెళ్తాడు. అతని తల్లిదండ్రులు చాలా సంతోషంగా కనిపిస్తారు. ధర్మ వ్యాధులు వారికి నమస్కరించి యోగక్షేమాలు అడుగుతాడు.

ధర్మవ్యాధుడు తల్లిదండ్రులకు కౌశికున్ని పరిచయం చేస్తాడు. ఈ తల్లిదండ్రుల సేవవలననే గొప్ప జ్ఞానం లభించిందని, వారే తనకు దైవమని చెబుతాడు. భార్యా పిల్లలతో కలిసి తల్లిదండ్రులకు కావలసినవి అందిస్తూ వారికి సేవ చేస్తానని ధర్మవ్యాధుడు కౌశికునికి తెలియజేస్తాడు. తల్లిదండ్రుల సేవ వల్ల అనేక పుణ్యకార్యాలు చేసిన ఫలితం లభిస్తుందని, ఈ లోకంలో పుణ్యాన్నికోరే గృహస్థుడు తల్లి, తండ్రి, గురువు, అగ్ని, ఆత్మ ఐదుగురిని పూజించాలని ధర్మవ్యాధుడు బోధిస్తాడు.

ధర్మవ్యాధుడు కౌశికుడితో "ఇల్లాలు పంపడం వల్ల నీకు ధర్మ మార్గాలను వివరిస్తాను కానీ నువ్వంటే నాకిష్టం లేదు" అని అన్నాడు. కౌశికుడు వృద్ధులైన తన తల్లిదండ్రుల అనుమతి తీసుకోకుండా జ్ఞానం పొందడానికి బయలుదేరాడు. దూరం చేసుకున్న తల్లిదండ్రులు బాధపడి గ్రుడ్డివాళ్ళయ్యారు. అందుకే కౌశికుడు ధర్మవ్యాధుడికి నచ్చలేదు.

ధర్మవ్యాధుని మాటలు కౌశికునికి ఎంతగానో నచ్చాయి. ధర్మవ్యాధుని స్నేహం దొరకడం తన అదృష్టం అని చెప్పి, తల్లిదండ్రులను సేవించి తరిస్తానని ధర్మవ్యాధునితో చెప్పి కౌశికుడు వెళ్లిపోయాడు.

**2. "ప్రత్యక్ష దైవాలు" పాఠ్యభాగం ఆధారంగా ధర్మవ్యాధుని వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి.**

**జ.** తల్లిదండ్రులకు సేవ చేస్తూ అపరిమిత జ్ఞానాన్ని పొంది అందరికీ ఆదర్శంగా నిలిచిన ధర్మవ్యాధుని వ్యక్తిత్వాన్ని ప్రత్యక్ష దైవాలు పాఠం ఆధారంగా పరిశీలించగా ఈ విధంగా విశ్లేషించవచ్చు.

**తల్లిదండ్రులే దైవాలు :** ధర్మవ్యాధుడు విశేష జ్ఞానము కలిగిన వాడు. ధర్మాన్ని ఆచరించేవాడు. తల్లిదండ్రుల సేవ వలననే జ్ఞానము, సంపద, ఆనందంవంటి సర్వ సుఖాలు లభిస్తాయని నమ్మినవాడు. తల్లిదండ్రులకు నచ్చిన ఆహారాన్ని అందిస్తూ, వారిని విశాలమైన భవనంలో ఉంచాడు. వారికి ఏ లోటు లేకుండా చూసుకున్నాడు. ధర్మ వ్యాధుని దృష్టిలో తల్లిదండ్రుల సేవ వేదాధ్యయనముతో సమానం. వ్రతాలు, యజ్ఞాలకు మించిన ఫలితాన్ని ఇస్తుంది. తల్లిదండ్రులనే దైవంగా భావించేవాడు.

**గృహస్థధర్మాన్ని పాటించేవాడు :** ధర్మవ్యాధుడు గృహస్థుడు. తల్లిదండ్రులను భార్యా పిల్లలను పోషించడానికి వృత్తిధర్మాన్ని పాటించేవాడు. భార్యా పిల్లలతో కలిసి ప్రతిరోజు తల్లిదండ్రులను సేవించేవాడు. తల్లి, తండ్రి, గురువు, అగ్ని, ఆత్మ అనే ఐదుగురిని సంతోష పరిచేవాడు. క్రమం తప్పకుండా గృహస్థ ధర్మాన్ని పాటించేవాడు.

**ఓర్పు, గౌరవంకలవాడు :** ధర్మ సూత్రాలను తెలుసుకోవాలని కౌశికుడు ధర్మవ్యాధుని వద్దకు వచ్చాడు. వృద్ధులైన తల్లిదండ్రులను వదిలి కౌశికుడు జ్ఞానం కోసం రావడం ధర్మవ్యాధునికి నచ్చలేదు. అయినా అతన్ని క్షమించి పతివ్రతయైన ఇల్లాలు పంపిన కారణంగా కౌశికునికి ధర్మ సూక్ష్మాలను బోధించాడు. లేకపోతే కౌశికునికి ధర్మబోధ చేసేవాడు కాదు. దీన్నిబట్టి అతడు క్షమాగుణం కలవాడని, ఇతరుల పట్ల భక్తి భావాలు కలవాడిని స్పష్టమవుతున్నది.



GSR INFO - www.gsrmaths.in www.apbadi.net

**3. వృద్ధాశ్రమాలు పెరిగిపోతున్న నేటిరోజుల్లో తల్లిదండ్రులు సేవను మించిన ధర్మం లేదు - అనే ధర్మవ్యాధుని అభిప్రాయ ప్రాధాన్యతను పాఠం ఆధారంగా వివరించండి.**

**జ.** తల్లిదండ్రుల సేవ యొక్క ప్రాధాన్యతను "ప్రత్యక్ష దైవాలు" పాఠంలో ధర్మవ్యాధుని పాత్ర ద్వారా చక్కగా తెలియజేశారు. ధర్మ వ్యాధుడు తల్లిదండ్రులను దైవంగా భావించాడు. వారి సేవలో ధరించడమే అత్యంత ముఖ్యమైన ధర్మంగా గుర్తించాడు. తల్లిదండ్రులకు సేవ చేస్తే లోకంలో అన్ని లభిస్తాయని, యజ్ఞయాగాదులు, వ్రతాలు చేసిన ఫలితం లభిస్తుందని ధర్మవ్యాధుడు నమ్మాడు. అందుకే అతనికి సమస్త జ్ఞానము కలిగింది.

నేడు అలాంటి పరిస్థితులు చాలావరకు కనుమరుగయ్యాయి. ధర్మవ్యాధుని వంటివాళ్లు చాలా తక్కువ. సంపాదన మీద ఆశ అధికం కావడం, వృద్ధుల పట్ల సేవాభావం లేకపోవడం, చూసుకునే తీరిక లేకపోవడం, పిల్లలు తల్లిదండ్రులను భారంగా భావిస్తున్నారు. ఈ కారణంగా నేడు వృద్ధాశ్రమాలు ఎక్కువవుతున్నాయి. ఇది చెప్పుకోదగిన పరిణామం కాదు.

ధర్మవ్యాధుని కథ వల్ల మనకు తల్లిదండ్రుల సేవ ఆవశ్యకత తెలియవస్తుంది. పిల్లలు తల్లిదండ్రులకు కావలసిన ఆహారము, వస్త్రాలు, ఆభరణాలు మొదలైన అందించడంతో పాటు వారితో మాట్లాడడానికి, వారి అవసరాలను తెలుసుకోవడానికి సమయం కేటాయించి, వారితో ఆప్యాయత అనురాగాలను పంచుకోవాలి. దానిద్వారా సమాజంలో గొప్పగా గుర్తింపబడతారు. ధర్మవ్యాధుడు తల్లిదండ్రులకు సేవ చేయడం ద్వారా లోకానికి ఆదర్శంగా నిలిచాడు.

**4. కౌశికుడు-ధర్మవ్యాధుల వృత్తాంతాన్ని సంభాషణ రూపంలో రాయండి?**

**జ.** గురువు వద్ద విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న కౌశికుడు మరింత జ్ఞానార్జన చేయాలనే ఉద్దేశంతో ఒక పతివ్రత సూచనమేరకు ధర్మవ్యాధుని వద్దకు వెళ్లాడు. ఆ సందర్భంలో

కౌశికుడు : ఇది అంగడిలా ఉందే. మీ ఇల్లు ఎక్కడ ఉంది.

ధర్మవ్యాధుడు : పక్కనే. వెళ్దాం పద.


కౌశికుడు : మీ ఇంట్లో ఎవరెవరు ఉంటారు

ధర్మవ్యాధుడు : నేను, నా తల్లిదండ్రులు, భార్యాపిల్లలు.

కౌశికుడు : మీ తల్లిదండ్రులు కూడా మీతోనే ఉంటారా?

ధర్మవ్యాధుడు : అవును. చూపిస్తాను నాతో రండి

కౌశికుడు : మీ తల్లిదండ్రులు అదృష్టవంతులు.




ధర్మవ్యాధుడు: వారు సేవ చేసుకునే అదృష్టం నాకు లభించింది మహానుభావా! అందువల్లనే నాకు జ్ఞానం అబ్బింది.

కౌశికుడు : తల్లిదండ్రుల సేవవల్ల జ్ఞానం ఎలా లభిస్తుంది.

ధర్మవ్యాధుడు : తల్లిదండ్రుల సేవవల్ల యజ్ఞాలు, వ్రతాలు చేసిన ఫలితం కలుగుతుంది. వేదాలు చదివిన పుణ్యం లభిస్తుంది. తల్లిదండ్రులే నాకు ప్రత్యక్షదైవాలు. ఇతర దైవాలు నాకు తెలియదు.

కౌశికుడు : నేను మీదగ్గర జ్ఞానం పొందడానికి చాలా విషయాలు తెలుసుకోవాలని వచ్చాను.

ధర్మవ్యాధుడు : ఏమి తెలుసుకోవాలనుకున్నావు.

కౌశికుడు : మీకు తెలిసినదంతా తెలియజెప్పండి.

ధర్మవ్యాధుడు : ఓ మహర్షీ! మిమ్మల్ని ఒక పతివ్రత ఇక్కడకు పంపింది. కాబట్టి చెబుతాను. నీ ప్రవర్తనబట్టి కాదు.



GSR INFO - www.gsrmaths.in www.apbadi.net

కౌశికుడు : నా ప్రవర్తనలో లోపమేమిటో చెప్పండి మహానుభావా!

ధర్మవ్యాధుడు : వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను విడిచిపెట్టి తిరగడం నీవుచేసిన పెద్దతప్పు. వాళ్ళను చాలా బాధ పెట్టావు. వాళ్లు గ్రుడ్డివాళ్లు కావడానికి కారణమయ్యావు. నీవు జ్ఞానం పొందలేవు.

కౌశికుడు : ఎందుకు పొందలేను.

ధర్మవ్యాధుడు : తల్లిదండ్రుల సేవే సమస్తజ్ఞానం పొందడానికి కారణం. అది నీవు చేయలేదు. ఇప్పటికైనా వెళ్లి వారి సేవ చేసుకో. నీకు శుభం కలుగుతుంది.

కౌశికుడు : ఓ పుణ్యాత్ముడా! నా కళ్ళు తెరిపించావు. నీవు చెప్పింది నిజం. వెళ్లి నా తల్లిదండ్రులకు సేవచేసుకుంటాను.

**5. విద్య / ఉద్యోగం నిమిత్తం తనకు దూరంగా ఉన్న పిల్లల గురించి తల్లిదండ్రుల అభిప్రాయాన్ని ఆత్మకథగా రాయండి.**

**జ.** మాది ఒక మారుమూల గ్రామం. ఒక ఎకరం పొలం మీద ఆధారపడి జీవిస్తాము. మా దంపతులకు ఇద్దరు కొడుకులు ఒక కూతురు. కూతురికి పెళ్లి అయింది. ఆమె భర్తతో కలిసి పట్టణంలో సుఖంగా ఉంటున్నది. ఆమె గురించిన దిగులే లేదు. ఇక నాకు ఇద్దరు కొడుకులు అన్నాను కదా. వారు నేను పడే కష్టం పడకూడదనీ, బాగా చదివించి మంచి ఉద్యోగస్తులనుచేస్తే నా కష్టాలు తీరుతాయని ఆశతో చిన్నప్పటి నుంచి పట్నంలో ఎంతో డబ్బు ఖర్చు పెట్టి చదివించాను. అదృష్టవశాత్తు నా అంచనాలకు అనుగుణంగా చదువుకున్నారు. ఒకడేమో ఇంజనీరుగా విదేశాల్లో స్థిరపడ్డాడు. రెండవవాడు దేశ రాజధానిలో కలెక్టరుగా పని చేస్తాడు. వాళ్ల భవిష్యత్తుతో మాకు ఏ దిగులు లేదు.

దిగులంతా మా భవిష్యత్తు గురించే. పిల్లల భవిష్యత్తు గురించి తాపత్రయ పడ్డామే గానీ వారు దగ్గర లేని లోటు ఇప్పుడు తెలుస్తుంది. అది వృద్ధాప్యం వచ్చిన తర్వాత, ఎవరైనా మన దగ్గర ఉంటే బాగుండు అనిపిస్తుంది. అందరూ ఉండి ఏకాకిగా బ్రతకాల్సి వచ్చింది అనే బాధ. పిల్లలు బాగా సంపాదిస్తున్నారన్న సంతోషాన్ని మింగేసింది. ఏదైనా ఒంట్లో సుస్తీచేస్తే ఇరుగుపొరుగు వారి మీద ఆధార పడాల్సిందే. ఉద్యోగం వచ్చిన కొత్తలో రోజు ఫోన్లో మాట్లాడే వాళ్ళు. ఇప్పుడేమో పని ఒత్తిడి ఎక్కువంట. వారానికో 15 రోజులకు ఒకసారి ఫోన్‌లో హలో అంటారు. ఆ మాట కోసం కళ్ళలో వత్తులేసుకుని ఎదురు చూడాల్సివస్తోంది. అయినా ఇరుగు పొరుగు వారు ఆ కష్టం తెలియకుండా చూస్తున్నారులే.

పిల్లలు గొప్ప స్థాయిలో ఉన్నారని, సంతోషంగా ఉన్నారని ఆలోచించినప్పుడు చాలా ఆనందం కలిగినా వాళ్లు దూరంగా ఉండడం మాకు చాలా బాధగా ఉంటుంది. ఈ వయసులో వారి తోడు మాకు చాలా అవసరం. అందుకే ఆలోచిస్తున్నాం. వాళ్లు మా దగ్గరకు వచ్చే అవకాశం కుదరకపోతే, మేమే వాళ్ళ దగ్గరికి వెళ్లాం నిర్ణయించుకున్నాం. అందరూ కలసి ఉంటేనే నిజమైన ఆనందం. అదే అందరూ నమ్మే సత్యం. అందరి అనుభవంలోనిదే. కానీ మారుతున్న సమాజంలో మనిషి సుఖంగా జీవించాలంటే డబ్బు తప్పనిసరి అయినప్పుడు ఇలాంటి బాధలన్నీ పడాల్సిందే. అందుకే తరతరాలు అనుబంధాన్ని ఈ ఊరిలో వదిలి పిల్లల్ని కలుసుకోవడానికి ఒంటరిగా బయలుదేరాలని నిర్ణయించుకున్నాం. తప్పదుగా మరి.



GSR INFO - www.gsrmaths.in www.apbadi.net

## 8వ రోజు 25.03.2026

**పాఠం : ప్రత్యక్ష దైవాలు : భాషాంశాలు**

**అంశం : పదజాలం :**

**అర్థాలు :**

జనకుడు = తండ్రి, అమరులు = దేవతలు, భూషణం = ఆభరణం, వాంఛ = కోరిక, హర్మ్యాలు = భవనాలు, మేడలు, హితము = మేలు, సౌరభము = సువాసన, అభిమతము = ఇష్టము, అంబరము = వస్త్రము, ఆకరము = నిలయము, మేను = శరీరము, విగతచక్షులు = అంధులు, భంగి = విధము, పథం = మార్గం.

**పర్యాయపదాలు :**

పుత్రుడు = కుమారుడు, కొడుకు, సుతుడు, నందనుడు, తనయుడు.

వస్త్రము = అంబరము, వలువ, చేలము, పుట్టము.

చక్షువు = కన్ను, అక్షి, నయనము, నేత్రము.

వహ్ని = అగ్ని, జ్వలనుడు, అనలము, నిప్పు, హవ్యవాహనుడు.

వసుధ = భూమి, ధర, ధరణి, నేల, పుడమి, క్ష్మా, ఇల, పృథ్వి.

దేహము = శరీరము, కాయము, మేను, తనువు, ఒడలు.

**నానార్థాలు:**

గురువు = ఉపాధ్యాయుడు, తండ్రి, తాత, అన్న, బృహస్పతి.

అర్థం = శబ్దార్థము, ధనము, కారణము, న్యాయము.

ఫలం = ప్రయోజనము, పండు.

బుధుడు = బుధ గ్రహము, పండితుడు, దేవత.

వంశం = వెదురు, పిల్లనగ్రోవి, సమూహము.


అంబరము = వస్త్రము, ఆకాశము, శూన్యము.

అనలము = అగ్ని, నల్లజీడి, జఠరాగ్ని,

వేదము = శ్రుతి, తెలివి.

వసుధ = భూమి, ప్రదేశం.

ధర్మము = పుణ్యము, న్యాయము, ఆచారము.




**వ్యుత్పత్త్యర్థాలు:**

ధర్మం = విశ్వమును ధరించినది (పుణ్యం).

బుధుడు = అన్నింటినీ తెలిసినవాడు (విద్వాంసుడు)



GSR INFO - www.gsrmaths.in www.apbadi.net

జనని = జన్మనిచ్చునది, సంతానం కనునది (తల్లి)

జామదగ్ని = జమదగ్ని కుమారుడు (పరశురాముడు)

దేహము = అన్న రసాదుల చేత వృద్ధిపొందేది (శరీరం)

అమరులు = మరణము లేని వారు (దేవతలు)

వంశము = అడుగబడినది (కులము)

పతివ్రత = పతి సేవయే వ్రతముగా కలది (సాధ్వి)

అనలుడు = లోకమునకు జీవనాధారమైన వాడు. (అగ్ని)

వసుధ = బంగారము గర్భము నందు కలిగినది (భూమి).

**ప్రకృతి – వికృతులు :**

కార్యము – కర్జము యజ్ఞం– జన్నం దృఢం– దిటవు

పుత్రుడు –బొట్టె విజ్ఞానం – విన్నాణం హృదయం – ఎద, ఎడద, డెందము

స్నేహం – నెయ్యం స్థిరము – తిరము దృష్టి – దిష్టి

ధర్మము – దమ్మము.

## 9వ రోజు 26.03.2026

**పాఠం : ప్రత్యక్ష దైవాలు : అంశం : వ్యాకరణాంశాలు**

**సంధులు:**

నిజంబు + అగు = నిజంబగు(ఉత్వసంధి) మూలంబు + ఐనది = మూలంబైనది (ఉత్వసంధి)

కలదు + ఒక = కలదొక (ఉత్వసంధి) వేల్పులు + అనఘ = వేల్పులనఘ(ఉత్వసంధి)

నీవు + ఒకరుండవు = నీవొకరుండవు (ఉత్వసంధి).

**సూత్రం :** ఉత్తునకచ్చు పరమైతే సంధి నిత్యము.

జ్ఞాన + అర్థంబు = జ్ఞానార్థంబు (సవర్ణదీర్ఘసంధి) అంబర + ఆభరణం = అంబరాభరణం (సవర్ణదీర్ఘసంధి)
ధర్మ + ఆత్ముడు = ధర్మాత్ముడు (సవర్ణదీర్ఘసంధి)

**సూత్రం :** అ, ఇ, ఉ, ఋ లకు అవే అచ్చులు (సవర్ణాచ్చులు) పరమైతే వాటి దీర్ఘాలు ఏకాదేశముగా వస్తాయి.

విజ్ఞాన + ఉన్నతి = విజ్ఞానోన్నతి (గుణసంధి) శుభ + ఉదయం = శుభోదయం (గుణసంధి)

**సూత్రం :** అకారమునకు ఇ, ఉ, ఋలు పరమైతే క్రమంగా ఏ, ఓ, అర్ లు ఏకాదేశమగును

అభి + అంతరం = అభ్యంతరం(యణాదేశ సంధి)

**సూత్రం :** ఇ, ఉ, ఋ లకు అసవర్ణాచ్చులు (సమానంకానిఅచ్చులు) పరమైతే క్రమంగా య, వ, రలు ఆదేశంగా వస్తాయి.



GSR INFO - www.gsrmaths.in www.apbadi.net

ఈ + మెయి = ఇమ్మెయి (త్రికసంధి)

ఈ + మహాత్ముడు = ఇమ్మహాత్ముడు (త్రికసంధి)

ఆ + విప్రుడు = అవ్విప్రుడు (త్రికసంధి)

ఆ + పతివ్రత = అప్పతివ్రత (త్రికసంధి)

ఏ + మెయిన్ = ఎమ్మెయిన్ (త్రికసంధి)

ఈ + కన్య = ఇక్కన్య (త్రికసంధి)

ఆ + ముదుసలి = అమ్ముదుసలి (త్రికసంధి)

**సూత్రం -1 :**

1) ఆ, ఈ, ఏ లు త్రికములు.

2) త్రికము మీది అసంయుక్త హల్లునకు ద్విత్వంబు బహుళంబుగానగు.

3) ద్విరుక్తంబగు హల్లు పరంబగునపుడు ఆచ్చికంబైన దీర్ఘమునకు హ్రస్వంబగు.

**సమాసములు :**

జననీజనకులు = జననియు, జనకుడును (ద్వంద్వ సమాసం)

ఫలపుష్పములు = ఫలములును, పుష్పములును (ద్వంద్వ సమాసం)

వస్త్రభూషణములు = వస్త్రములును, భూషణములును (ద్వంద్వ సమాసం)

భక్ష్యభోజ్యములు = భక్ష్యములును, భోజ్యములును (ద్వంద్వ సమాసం)

ధర్మపథం = ధర్మమైనపథం (విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం )

సనాతనధర్మం = సనాతనమైన ధర్మం (విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం)

మహితాసనం = గొప్పదైన ఆసనం (విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం)

మానవదేహం= మానవుని యొక్క దేహం (షష్ఠీ తత్పురుష సమాసం)

శోకాగ్ని= శోకమనెడి అగ్ని (రూపక సమాసం)

మధ్యాహ్నం= అహ్నము మధ్యభాగం (ప్రథమా తత్పురుష సమాసం)

మహాత్ముడు = గొప్ప ఆత్మకలవాడు (బహువ్రీహి సమాసం)

నిర్లక్ష్యం= లక్ష్యంలేనిది (అవ్యయీభావ సమాసం)

మిథిలానగరము = మిథిల అను పేరుగల నగరము (సంభావన పూర్వపద కర్మధారయ సమాసం)

**అలంకారములు**

1. నీక వగచి వగచి నిర్భిన్న హృదయులై విగతచక్షులైరివినవె?

వార లరిగి యింకనైననమ్ముదుసళ్ళ యుదగ్ర శోకవహ్నినార్పవయ్య.

**సమన్వయం :** పై పద్యమునందు "శోకవహ్ని" యన్నప్పుడు శోకమును వహ్నితో పోల్చారు. ఉపమేయమైన శోకమునకు ఉపమానమైన వహ్ని (అగ్ని)కి అబేధము చెప్పబడినది. కాబట్టి ఇది రూపకాలంకారము.

**నిర్వచనము :** ఉపమాన ఉపమేయములకు అభేదము చెప్పిన రూపకాలంకారము.



GSR INFO - www.gsrmaths.in www.apbadi.net

**2. సంసార సాగరాన్ని ఈదుట కష్టం.**

**సమన్వయం :** పై ఉదాహరణములో "సంసార సాగరం" అనడంలో సంసారమును సాగరముతో పోల్చారు. ఉపమేయమైన సంసారమునకు, ఉపమానమైన సాగరమునకు అభేదం చెప్పబడినది కాబట్టి ఇది రూపకాలంకారం.

**3. ప్రభుత్వం రైతులపై దయావర్షం కురిపించింది.**

సమన్వయం : పై ఉదాహరణములో "దయావర్షం" అనడంలో దయను వర్షంతో పోల్చారు. ఉపమేయమైన దయకు ఉపమానమైన వర్షానికి అభేదము చెప్పబడినది కాబట్టి ఇది రూపకాలంకారము.

## ఛందస్సు :

కవిత్వం మూడు రకాలుగా ఉంటుందని అది పద్య రూపం, గద్య రూపం, పద్యము గద్యము కలిసిన చంపూ రూపం. పై మూడింటిలో పద్య లక్షణాలు గురించి తెలిపే శాస్త్రాన్ని ఛంద శాస్త్రం అంటారని, కనుక పద్యాలు అనేవి పద్య పాదాలతోనూ పద్య పాదాలనేవి గణాలతోనూ గణాలనేవి గురు,లఘువులతోనూ ఏర్పడతాయని తెలియజేయాలి. అలా పరీక్షల్లో పద్య పాదాలు ఇచ్చి గురులఘువులు గుర్తు పెట్టాలన్నప్పుడు ఏది గురువు అవుతుంది, ఏది లఘువు అవుతుంది. లక్షణాలను సవివరంగా వివరించి, బోధించినప్పుడు విద్యార్థులు ఆ ప్రశ్నకు చక్కని సమాధానం రాస్తారు.

కింది పద్యపాదాలకు గురు లఘువులు గుర్తించి, గణవిభజన చేసి, ఏ పద్యపాదమో రాయండి.

U I I   U I U   I I I   U I I   U I I   U I U   I U

1. ఎంతయు । వృద్ధులై । తమకు । నీవొక । రుండవ । తెప్పగా । గ న

భ   ర   న   భ   భ   ర   వ

ఇది ఉత్పలమాల పద్యపాదము.

I I I   I U I   U I I   I U I   I U I   I U I   U I U

2. అనుప । మమెట్టి । వారల । కునంద । దుధర్మ । పథంబు । ధాత్రిలో

న   జ   భ   జ   జ   జ   ర

ఇది చంపకమాల పద్య పాదము.




## ఆధునిక వచనంలోకి మార్చుట :

1. ధర్మవ్యాధుండు కౌశికునితో యిట్లనియె.

జ. ధర్మవ్యాధుడు కౌశికునితో ఇట్లా అన్నాడు.

2. గృహంబునకు రమ్మనియతనిం దోడ్కొనిచనియె.

జ. గృహానికి(ఇంటికి) రమ్మని అతణ్ణి వెంటపెట్టుకొని వెళ్ళాడు.

3. ఇమ్మహాత్ముండు మనలనూచువేడ్క నిటవచ్చెనని చెప్పిన.

జ. ఈ మహానుభావుడు మనల్ని చూడాలనే కోరికతో ఇక్కడకు వచ్చాడని చెప్పగానే.

4. బతివ్రతా పనుపునంజేసి నీవు ధర్మజ్ఞానార్థంబునా యున్నయెడకుం జనుదెంచితివి.

జ. పతివ్రత పంపడం వల్లనువ్వు ధర్మజ్ఞానంకోసం నేనున్న చోటుకు వచ్చావు.



GSR INFO - www.gsrmaths.in   www.apbadi.net

## 10వ రోజు 28.03.2026

ప్రత్యక్ష దైవాలు పూర్తి పాఠ్యాంశం పై పునర్విమర్శ/లఘు పరీక్ష

## 11వ రోజు 30.03.2026

బతుకుగంప - పాఠ్యాంశ చర్చ : చదవండి - చర్చించండి, ఉద్దేశం, రచయిత్రి పరిచయం, ప్రక్రియ - కథానిక.

**ఉద్దేశం :** మానవ జీవితంలో కష్టసుఖాలు ఉంటాయి. కష్టాలు వచ్చినప్పుడు వాటిని ఆత్మస్థైర్యంతో ఎదుర్కోవాలి. మనకు ఉన్నంతలో తృప్తిగా జీవించాలి.తోటి వారికి చేయూతనందించాలి. మనిషికి మనిషే తోడు, మానవత్వమే జీవిత పరమార్ధమని చెప్పడం ఈ పాఠం ఉద్దేశం.

**రచయిత్రి పరిచయం :** నిరుపేదల జీవిత వాస్తవాలను కథా వస్తువుగా తీసుకొని, రచనలు చేసిన కథా రచయిత్రి మూలింటి చంద్రకళ గారు. వీరు చిత్తూరు జిల్లా అరగొండలో జన్మించారు. రాజగోపాల్, విమలమ్మ వీరి తల్లిదండ్రులు. భర్త రామకృష్ణ గారి సహకారంతో కథలు, కథానికలురాశారు. అందులో ఒక ప్రయాణం, బతుకు గంప, ఒక రైతు కథ ముఖ్యమైనవి. వీటితోపాటు భానుమతి రామకృష్ణ గారి అత్తగారి కథలకు, మునిమాణిక్యం నరసింహారావు గారి కాంతం కథలకు రేడియోలో ప్రసంగ వ్యాసాలు చేశారు. ప్రస్తుత పాఠ్యభాగం ఆమె కథల నుండి స్వీకరించబడింది.

1. **ప్రక్రియ– కథానిక :** కథానిక (కథ) వచన ప్రక్రియ. తెలుగు సాహిత్యం లో నేడు 'కథ' ' కథానిక' అనేవి పర్యాయపదాలుగా మారిపోయాయి. వ్యక్తి జీవితంలో సన్నివేశాన్ని లేదా సంఘటనల మధ్య సంబంధాన్ని కళాత్మకంగా చిత్రిస్తుంది. క్లుప్తత దీని ప్రధాన లక్షణం. పాత్రలు, నేపథ్యము, కతనము, జీవన వాస్తవ చిత్రణ, కంఠస్వరము కథానికలో ముఖ్యమైన అంశాలు.

*గద్య పాఠ్యాంశాలను బోధించేటప్పుడు విద్యార్థులలో భాషా సామర్థ్యాలను, గ్రహణ శక్తిని పెంపొందించడం ఉపాధ్యాయుడి ప్రధాన ఉద్దేశం. ఈ బోధనను సమర్థవంతంగా చేయడానికి ఉపాధ్యాయుడు పాటించాల్సిన ముఖ్యమైన సూచనలు :*

1. **సన్నద్ధత :**

**పాఠ్య ఉద్దేశం :** పాఠం ద్వారా విద్యార్థుల్లో ఏ సామర్థ్యాలు (అర్థం చేసుకోవడం, సొంత మాటల్లో చెప్పడం, సృజనాత్మకత) పెంపొందించాలో ముందుగా నిర్ణయించుకోవాలి.

**పూర్వజ్ఞానం :** పాఠం ప్రారంభించే ముందు విద్యార్థులకు ఆ అంశంపై ఉన్న పరిజ్ఞానాన్ని ప్రశ్నల ద్వారా అంచనా వేయాలి.

2. **ఆదర్శ పఠనం :**

**స్పష్టత :** ఉపాధ్యాయుడు స్పష్టమైన ఉచ్చారణతో, ఆరోహణ అవరోహణ క్రమంతో, భావయుక్తంగా పాఠాన్ని చదివి వినిపించాలి.

**విరామ చిహ్నాలు :** చదివేటప్పుడు కామా (,), ఫుల్ స్టాప్ (.), ఆశ్చర్యార్థకం (!) వంటి విరామ చిహ్నాలను పాటిస్తూ చదవాలి. దీనివల్ల విద్యార్థులకు భాషా వినిమయంపై అవగాహన కలుగుతుంది.

3. **విద్యార్థుల పఠనం :**

**ప్రకాశ పఠనం :** విద్యార్థులతో గట్టిగా చదివించాలి. వారు తప్పులు చదువుతుంటే సున్నితంగా సవరించాలి.



GSR INFO - www.gsrmaths.in www.apbadi.net

**మౌన పఠనం :** పాఠాన్ని మనసులో చదువుకోమని చెప్పి, అందులోని ముఖ్య అంశాలను గుర్తించమని సూచించాలి. దీనివల్ల ఏకాగ్రత పెరుగుతుంది.

**4. పదజాలం మరియు వివరణ :**

**కఠిన పదాలు :** పాఠంలో వచ్చే కఠిన పదాలకు అర్థాలను బ్లాక్‌బోర్డ్‌పై రాయాలి. వాటిని సొంత వాక్యాలలో ప్రయోగించేలా ప్రోత్సహించాలి.

**సందర్భం :** కేవలం అర్థమే కాకుండా, ఆ పదం ఏ సందర్భంలో వాడబడిందో వివరించాలి.

**వ్యాకరణాంశాలు :** పాఠం మధ్యలో వచ్చే సంధులు, సమాసాలు, భాషా భాగాలను సందర్భోచితంగా వివరించాలి.

**5. చర్చ మరియు విశ్లేషణ :**

**ప్రశ్నోత్తరాలు :** పాఠం మధ్యలో చిన్న చిన్న ప్రశ్నలు అడుగుతూ విద్యార్థులు పాఠాన్ని అనుసరిస్తున్నారో లేదో గమనించాలి.

**విశ్లేషణ :** పాఠంలోని సందేశాన్ని లేదా నీతిని విద్యార్థులతోనే చర్చించి వారి అభిప్రాయాలను అడగాలి.

**సృజనాత్మకత :** పాఠం చివరలో ఆ కథను లేదా వ్యాసాన్ని విద్యార్థుల సొంత మాటల్లో చెప్పడం లేదా రాయడం వంటి కృత్యాలు ఇవ్వాలి.

**6. బోధనోపకరణాల వాడకం :**

పాఠానికి సంబంధించి చిత్రపటాలు లేదా డిజిటల్ కంటెంట్‌ను ప్రదర్శించడం ద్వారా పాఠంపై ఆసక్తిని పెంచాలి.

***ముఖ్య గమనిక :*** *గద్య బోధనలో ఉపాధ్యాయుడి పని కేవలం చదివి వినిపించడం మాత్రమే కాదు, విద్యార్థి ఆ భాషను తన సొంత అవసరాలకు వాడుకునేలా సిద్ధం చేయడం.*

## 12వ రోజు 31.03.2026

బతుకు గంప పాఠ్యాంశబోధన – అంశం : ఎందుకో ఉదయం లేచినప్పటి నుంచీ .. అంటూ చెప్పి చాలా సాధారణంగా వెళ్ళిపోయింది వరకు

## 13వ రోజు 01.04.2026

బతుకుగంప : అంశం : ఎల్లమ్మ వెళ్లిపోయినా.. వాళ్ళందరికంటే ఎంతో ఎత్తులో ఉన్నట్లు కనిపించింది. బోధనా వివరణ:

## 14వ రోజు 02.04.2026

బతుకుగంప : ఇవిచేయండి : అంశం : అవగాహన – ప్రతిస్పందన అభ్యాసాలు.

**పరిచిత గద్యమిచ్చి, ప్రశ్నలడుగుట :**

'ఎందుకు ఎల్లమ్మా ఏడుస్తావన్నా' ఇంకేమనాలో తోచక. ఎందుకేందమ్మా?... వాడికేం బుద్ధి పుట్టేనో ఇంటికి! రావడమే సాలుకొనే, ఏం తినాలో తెలీకపోయె, మా అమ్మ కాడికి పోదామనుకుంటే వాళ్లకి జరిగేదే కష్టంగా ఉండే. మా అత్తని కూడా నేనే సాకాల్సి వచ్చె. ఏ పని చెయ్యాలో తెలవకపోయే, కూలికి పోదామంటే కడుపులో బిడ్డ వుండే. వంగి లేవడం కష్టంగా వుండె. అప్పుడు మాగేర్లో చానామంది పండ్లమ్ముకునే బతుకుతుంద్రి. వాళ్లలో పడి ఇట్లా చిన్నగా పండ్లమ్మబడ్తి, అట్లే పెద్దోడు పుట్టె, మళ్లీ పక్కూర్లో వున్నాడంటే బతిమిలాడి పిలసకొస్తి, కొద్దికాలం వుండే. మళ్లీ ఏమొచ్చనో ఏమో మళ్లీ



GSR INFO - www.gsrmaths.in www.apbadi.net

పాయ. ఇట్లేనమ్మా సంకలో బిడ్డ, కడుపులో బిడ్డ. నెత్తిన గంప పెట్టుకోని ఈదీదీ తిరిగి పిల్లల్ని సాకితి. ఇట్లె ఇన్నేళ్లూ యీ బతుకీడిస్తి, పిల్లకాయలకి పనిచేసే వయసొచ్చె. ఏదో పనికిపోయి బతుకుతార్లే అనుకుంటి. ఇద్దో ఇట్లా వచ్చి పడే ఆపద. ఏం చేయాలో అర్థంకాలేదమ్మా!.

అ) పై గద్యంలో ఏడుస్తున్నది ఎవరు ?

అ) ఎల్లమ్మ తన గతాన్ని గురించి ఎవరికి చెబుతుంది?

ఇ) ఎల్లమ్మ తన జీవనాన్ని ఎలా సాగిస్తుంది?

ఈ) పేరా ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారు చేయండి.

## 15వ రోజు 04.04.2026

బతుకుగంప - అంశం : వ్యక్తీకరణ - సృజనాత్మకత

**ఎల్లమ్మకు రచయిత్రికి మధ్య గల అనుబంధం:**

'బతుకుగంప' పాఠంలో నిస్స్వార్థపరురాలైన ఎల్లమ్మకు రచయిత్రికి మధ్య గల అనుబంధం హృదయాన్ని తాకేలా చేసింది. బ్రతుకుదెరువు కోసం ఎల్లమ్మ గంపను నెత్తిన పెట్టుకుని వీధి వీధి తిరుగుతూ పండ్లమ్ముతూ ఉండేది. రచయిత్రి ఎల్లమ్మ దగ్గర పండ్లు కొనుక్కుంటూ ఉండేది. పండ్లు కొనుక్కోవడంతో ఏర్పడిన పరిచయం రాను రానూ బలపడింది. ఎల్లమ్మ కొన్ని రోజులు కనపడకపోతే రచయిత్రికి వెలితిగా ఉండేది. రచయిత్రి ఎల్లమ్మను ఎంతో ఆప్యాయంగా పలకరించేది. పిలిచి మరీ అన్నం పెట్టేది. ఇద్దరూ మంచి చెడులు మాట్లాడుకునేవారు. ఒకరోజు రచయిత్రికి జ్వరం వచ్చింది. జ్వరంతో పడుకుని ఉన్న రచయిత్రిని ఎల్లమ్మ ఎంతో ఆప్యా యంగా పలకరించి ఇంటిపనంతా చేసి పెట్టింది. డబ్బులివ్వబోతే కృతజ్ఞతాపూర్వకంగా మాట్లాడి, తీసుకోవడానికి నిరాకరించింది. ఎల్లమ్మ తన కుటుంబ (వ్యక్తిగత) విషయాలను రచయిత్రితో పంచుకునేది. ఎల్లమ్మ భర్తకు యాక్సిడెంట్ అయ్యి ఆసుపత్రిలో ఉన్న విషయాన్ని రచయిత్రికి చెప్పి తన బాధను పంచుకుంది. రచయిత్రి చూపించే ప్రేమ, అభిమానం, ఆప్యాయతలతో ఎల్లమ్మ ఆ కుటుంబ సభ్యురాలైపోయింది.

భర్త వదిలేసి వెళ్ళినా ఎల్లమ్మ స్వశక్తితో పిల్లలను పెంచుకోవడం, తనకు బిడ్డలున్నప్పటికీ ఏటివరదలో కొట్టుకొచ్చిన బిడ్డ సాయిలును చేరదీసి ఆదరించి పెంచుకోవడం, వదిలేసిన భర్తకు యాక్సిడెంట్ అయితే బాధతో విలవిలలాడి పోవడం, బిడ్డలను ప్రేమగా పెంచుకోవడంలోనే తృప్తిని వెతుక్కోవడం వంటివి రచయిత్రికి ఎంతో ఆశ్చర్యాన్ని కలుగజేశాయి. ఈ సమాజంలో అన్నీ వుండి కూడా అసంతృప్తితో బాధపడే స్త్రీలందరి కంటే ఎల్లమ్మే గొప్పదని రచయిత్రి భావించింది.

**బతుకుగంప పాఠ్యభాగం ఆధారంగా ఎల్లమ్మ రచయితల మధ్య చర్చకు సంభాషణా రూపం :**

*సందర్భం : క్రమం తప్పకుండా పండ్లు అమ్మడానికి వచ్చే ఎల్లమ్మ పది రోజులపాటు కనిపించలేదు.*

ఎందుకు రాలేదు అని ఆలోచిస్తూ, ఆమె గురించే తపిస్తున్న రచయిత్రి ఇంటికి పది రోజుల తర్వాత ఎల్లమ్మ వచ్చింది. దిగులుగా ఏదో బాధలో ఉంది. ఆ సమయంలో రచయిత్రికి - ఎల్లమ్మకు మధ్య సంభాషణ ఇలా సాగింది.

ఎల్లమ్మ : అమ్మగారూ! బాగున్నారా? కొన్ని నీళ్లు ఇస్తారా?

రచయిత్రి : ఆ బాగున్నావే? ఏమైపోయినావిన్ని రోజులు? నువ్వేంటే ఇలా ఉన్నావు? ఏమైంది?

ఎల్లమ్మ : ఏం చెప్పేదమ్మా! మా ఆయనకు యాక్సిడెంట్ జరిగింది.



GSR INFO - www.gsrmaths.in www.apbadi.net

రచయిత్రి : ఎక్కడ? ఎప్పుడు?

ఎల్లమ్మ : మా ఆయన లారీ డ్రైవర్ కదా! ఆడ పోతుంటే టిప్పర్ గుద్దేసిందంట.

రచయిత్రి : ఏమైనా దెబ్బలు తగిలాయా?

ఎల్లమ్మ : కాళ్లు చేతులకు మంచి దెబ్బలు తగిలాయి. ప్రాణానికి ఏమీ ప్రమాదం లేదు. ఆసుపత్రిలో ఉందాడు.

రచయిత్రి : అయ్యో! ఎంత కష్టం వచ్చింది ఎల్లమ్మా! మరి నువ్వు ఆడ ఉండకుండా ఇక్కడికెందుకు వచ్చావు?

ఎల్లమ్మ : ఆసుపత్రి ఖర్చులకు డబ్బులు కావాలి కదమ్మా! పిల్లల పేరుతో నెలకు వంద రూపాయలు లెక్కన కడుతున్నా. వాటిని తీసుకోబోదామని వచ్చిండా.

రచయిత్రి : మరి మీ వాళ్ళు ఎవరూ రాలేదా?

ఎల్లమ్మ : ఎవరు పనులు వాళ్ళు ఉంటాయి. మన బాధలు మనమే పడాలి కదమ్మా!

రచయిత్రి : మరి ఇప్పుడు ఆ డబ్బులు సరిపోతాయా?

ఎల్లమ్మ : (బాధతో) తినో తినకో పండ్లమ్మి కూడబెట్టిన డబ్బుంది. పిల్లల పేరుతో దాచిన డబ్బు ఉంది. సరిపోతుంది.

రచయిత్రి : బాధపడకు ఎల్లమ్మా! నీ మంచితనమే నిన్ను కాపాడుతుంది.

ఎల్లమ్మ : (మాట్లాడుతూనే) ఇంట్లో సామానంతా సర్ది, అంట్లు తోమి, ఇల్లు ఊడ్చింది

రచయిత్రి : సరే ఎల్లమ్మా! ధైర్యంగా ఉండు నీకు నేను తోడుగా ఉంటా.

ఎల్లమ్మ : సరేనమ్మా! వెళ్ళొస్తాను.

## 16వ రోజు 06.04.2026

బతుకుగంప : అంశం : భాషాంశాలు,పదజాలం

**అర్థాలు :**

వెలితి = తక్కువ　　ఆశ్రయం = ఆధారం　　పొద్దస్తమానం = రోజాంతా (ఎల్లప్పుడూ)

స్తిమితపడు = కుదుటపడు　　దిక్కు = ఆధారం

**పర్యాయపదాలు :**

సొమ్ము = ధనము, డబ్బు, సంపద　　ఝషం = చేప, మత్స్యం, మీనం

దేహం = ఒళ్ళు, శరీరం, తనువు, కాయం　　ప్రభాతం = ప్రాతఃకాలం, వేకువ

**నానార్థాలు :**

బతుకు = జీవనం, స్థితి, జరుగుబాటు　　సంతానం = బిడ్డ, ఒక కల్పవృక్షం, కులం

సంసారం = కాపురం, కుటుంబం, పుట్టుక

**ప్రకృతి – వికృతులు :**

పంక్తి – బంతి　　కష్టం – కస్తి　　మూర్ఖుడు – మొరకు　　ముఖం – మోము

రాత్రి – రాతిరి　　స్నానం – తానం　　శబ్దం – సద్దు　　ప్రాణం – పాసం



GSR INFO - www.gsrmaths.in　www.apbadi.net

**జాతీయాలు:**

**వీధిపాలు చేయు =** దిక్కులేకుండా చేయు, వదలిపెట్టు, ఎవరూ పట్టించుకోక పోవడంచేత కష్టాలుపడుతూ ఉండడాన్ని చెప్పే సందర్భంలో వీధిపాలు చేయు అనేజాతీయాన్ని వాడుతారు.

**ఊపిరిపీల్చుకొను =** అనుకోని సంఘటనలు, ఊహించని ప్రమాదాలు, కష్టాల నుండి తప్పించుకొని బయటపడిన విషయం చెప్పవలసిన సందర్భంలో ఊపిరిపీల్చుకొను అనే జాతీయాన్ని వాడుతారు.

**తెల్లముఖంవేయు =** ఆశ్చర్యపోయారు అని చెప్పే సందర్భములో ఈ జాతీయాన్ని వాడుతారు.

## 17వ రోజు 07.04.2026

బతుకు గంప : వ్యాకరణ అంశాలు :

**క్రింది పదాలను విడదీసి సంధి పేరు రాయండి.**

పుణ్యాత్ముడు = పుణ్య + ఆత్ముడు (సవర్ణదీర్ఘ సంధి)

విషయమంతా = విషయము + అంతా (ఉత్వసంధి)

పండ్లమ్ముకొను = పండ్లు + అమ్ముకొను (ఉత్వ సంధి)

ఉన్నదేదో = ఉన్నది + ఏదో (ఇత్వసంధి)

**క్రింది పదాలను కలిపి, సంధి పేరు రాయండి.**

పోదాము + అనుకుంటే = పోదామనుకుంటే (ఉత్వసంధి)

స్నానము + లు = స్నానాలు (లు, ల, నల సంధి)

ఏమి + ఐనది = ఏమైనది (ఇత్వసంధి)

అక్కడ + అక్కడ = అక్కడక్కడ (ఆమ్రేడితసంధి)

జీవితము + అంత = జీవితమంత (ఉత్వసంధి)

**క్రింది పదాలకు విగ్రహవాక్యాలు రాసి సమాసం పేర్లు రాయండి.**

పదిరోజులు = పది సంఖ్య గల రోజులు (ద్విగు సమాసం)

కాళ్లుసేతులు = కాళ్లును, చేతులను (ద్వంద్వ సమాసం)

తెల్ల ముఖం = తెల్లనిదైన ముఖం (విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం)

అసాధారణం = సాధారణము కానిది (నఞ్ తత్పురుష సమాసం)

చిన్నబిడ్డ = చిన్నదైన బిడ్డ (విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం)

**అవ్యయీ భావ సమాసము :** లింగ వచన విభక్తులు లేనివి అవ్యయాలు. అను, యథా, ప్రతి, ఆ, స, పరి, అప, సహ, ఉప మొదలైనవి అవ్యయాలు. ఇది పూర్వపదంగా కలిగిన పదాలు అవ్యయీభావ సమాసాలు.

యథావిధి= విధియెట్లో అట్లు

ఆబాల గోపాలం = బాలుర నుండి గోపాలురవరకు

అనువర్షం = వర్షము ననుసరించి

అనుకూలం = కూలము ననుసరించి

యథాశక్తి = శక్తి యెంతో అంత, శక్తి ఉన్నంత, శక్తి ననుసరించి.

ప్రతి మాసం = మాసము మాసము

ప్రతి దినం = దినము దినము

ఉపవనం = వనమునకు సమీపంగా

సకుటుంబం = కుటుంబముతో సహా

**ఛేకానుప్రాసాలంకారము :** హల్లులలో గాని అచ్చులలో గాని తేడాలేని హల్లుల జంట అర్థభేదంతో వెంట వెంటనే (అవ్యవధానంగా) ప్రయోగించబడితే అది ఛేకానుప్రాసాలంకారము.



GSR INFO - www.gsrmaths.in www.apbadi.net

**ఉదా :** నేడు ధర ధర బాగా పెరిగిపోతుంది.

**సమన్వయం :** పై ఉదాహరణమునందు ధర అనే హల్లుల జంట వెంటవెంటనే ప్రయోగించబడింది. మొదటి ధరకు అర్థం భూమి. రెండవ ధరకు భూమి వెల, హల్లులలో గాని అచ్చుల్లో గాని తేడాలని హల్లుల జంట వెంటనే ప్రయోగించబడింది కనుక ఇది ఛేకానుప్రాసాలంకారము.

**ఉదా :** ఈఏడు ఏడురోజులపాటు వ్రతం చేయాలి.

**సమన్వయం :** పై ఉదాహరణమునందు ఏడు అనే పదం పక్క పక్కన ప్రయోగించబడింది. కానీ ఏడు అనే పదానికి సంవత్సరం, 7 (సంఖ్యావాచకం) అనేవేర్వేరు అర్థాలతో ప్రయోగించబడినది కనుక ఛేకానుప్రాసాలంకారము.

**ఉదా :** గోరువంక వంక చూసెను.

**సమన్వయం :** పై ఉదాహరణమునందు వంక అను హల్లుల జంట అర్థభేదంతో ప్రయోగించబడింది. (మొదటి వంకా అను పదం గోరువంక అనే పదంలో ఒకభాగం. రెండవ వంక అనే పదానికి వైపు అని అర్థం). కనుక ఇది ఛేకానుప్రాసాలంకారము.

**ఉదా :** సమస్యల సాధనకు నారి నారిబిగించింది.

**సమన్వయం :** పై ఉదాహరణ నందునారి అనుపదం స్త్రీ. వింటినారి అనే అర్థాలతో పక్కపక్కనే ప్రయోగించబడినది గనుక ఇది ఛేకానుప్రాసాలంకారము.

**ఉదా :** సుందరదరహాసరుచులు.

**సమన్వయం :** పై ఉదాహరణము నందు దర అనే హల్లుల జంటసుందర (అందమైన), దరహాసము (చిరునవ్వు) అనే వేర్వేరు అర్థాలతో వెంట వెంటనే ప్రయోగించబడినది కనుక ఇది ఛేకానుప్రాసాలంకారము.

**ఉదా :** రాజానీది శుభంకర కరం

**సమన్వయం :** పై ఉదాహరణమునందు కర అనే హల్లుల జంట శుభంకర (మంగళప్రదమైన) కరము (చేయి) అను వేర్వేరు అర్థాలలో ప్రయోగించబడినది కనుక ఇది ఛేకానుప్రాసాలంకారము.

**ఉదా :** ఆకొమ్మ కొమ్మవంచి పూలుకోసెను.

**సమన్వయం :** కొమ్మ అను హల్లుల జంట స్త్రీ, చెట్టు కొమ్మ అనే వేరు వేరు అర్థాలలో ప్రయోగించబడినది కనుక ఇది ఛేకానుప్రాసాలంకారం.

## కర్తరి కర్మణి వాక్యాలు :

**కర్తరి వాక్యము :** కర్త ప్రధానంగా కలది కర్తరి వాక్యము. అంటే కర్త ప్రథమా విభక్తిలోనూ కర్మ ద్వితీయా విభక్తిలోనూ ఉంటుంది.

**ఉదా :** ఎల్లమ్మ పండ్లను అమ్మింది.

**కర్మణి వాక్యము :** కర్మ ప్రధానంగా గలది కర్మణి వాక్యము. అంటే కర్మ ప్రథమావిభక్తిలోనూ కర్త తృతీయావిభక్తి లోనూ, క్రియకు బడు ప్రత్యయం చేరుతుంది.

**ఉదా :** ఎల్లమ్మచేత పండ్లు అమ్మబడ్డాయి.



GSR INFO - www.gsrmaths.in www.apbadi.net

**కర్తరి వాక్యము కర్మణి వాక్యము**

| | |
|---|---|
| ఆమె బిడ్డను చదివించింది. | ఆమె చేతబిడ్డ చదివించబడింది |
| వైద్యుడు వైద్యాన్ని చేశాడు. | వైద్యునిచే వైద్యం చేయబడింది. |
| అతడు కండక్టర్ ఉద్యోగాన్ని చేశాడు. | అతనిచే కండక్టర్ ఉద్యోగం చేయబడింది. |
| వారు పిల్లవాడిని కాపాడారు. | వారిచే పిల్లవాడు కాపాడబడ్డాడు. |

## 18వ రోజు 08.04.2026

బతుకు గంప: లఘుపరీక్ష

## 19వ రోజు 09.04.2026

రామాయణం; పరిచయం, ఉద్దేశ్యం, ప్రాశస్త్యం, వివరణ :

*పదవ తరగతి విద్యార్థులకు రామాయణాన్ని 'ఉపవాచకం'గా బోధించడం వెనుక లోతైన విద్యావిషయక మరియు నైతిక ఉద్దేశ్యాలు ఉన్నాయి. ఉపవాచకం విస్తార పఠనాన్ని పెంపొందించాలి . రామాయణ ప్రాశస్త్యాన్ని, దాని బోధన ఉద్దేశ్యాన్ని ఈ క్రింది విధంగావిశ్లేషణ చేయవచ్చు.*

**రామాయణ బోధన ఉద్దేశ్యం :**

**పదవ తరగతి స్థాయిలో రామాయణాన్ని బోధించడం వల్ల విద్యార్థులకు కలిగే ప్రయోజనాలు :**

**భాషా పరిజ్ఞానం :** ప్రాచీన కావ్య భాషను, అందమైన పద ప్రయోగాలను విద్యార్థులకు పరిచయం చేయడం.

**నైతిక విలువల పెంపు :** సత్యం, ధర్మం, త్యాగం వంటి గొప్ప విలువలను విద్యార్థుల వ్యక్తిత్వంలో భాగం చేయడం.

**ఆదర్శ జీవనం :** ఒక కొడుకుగా, అన్నగా, భర్తగా, స్నేహితుడిగా, పాలకుడిగా మనిషి బాధ్యతలు ఎలా ఉండాలో శ్రీరాముని పాత్ర ద్వారా నేర్పించడం.

**సంస్కృతీ పరిచయం :** భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు పురాణేతిహాసాల పట్ల గౌరవాన్ని పెంపొందించడం.

**నిర్ణయాత్మక శక్తి :** కష్టకాలంలో ధైర్యంగా ఎలా ఉండాలో, ధర్మాన్ని ఎలా కాపాడాలో నేర్పడం.

**రామాయణ ప్రాశస్త్యం :**

రామాయణం కేవలం ఒక కథ కాదు, అది ఒక జీవన వేదం. దీని విశిష్టతను ఈ క్రింది అంశాల ద్వారా వివరించవచ్చు:

1. **ఆదికవ్యం – ఆదికవి :**

   వాల్మీకి మహర్షి రచించిన రామాయణం సంస్కృత సాహిత్యంలోనే మొదటి కావ్యం (ఆదికవ్యం). ఇది ఛందోబద్ధమైన కవిత్వానికి పునాది వేసింది.

2. **మానవతా శిఖరం :**

   రామాయణంలో అద్భుత శక్తుల కంటే మానవ సంబంధాలకు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. తండ్రి మాట కోసం అడవులకు వెళ్లిన రాముడు, రాముడిని అనుసరించిన సీతాలక్ష్మణులు, అన్న కోసం రాజ్యాన్ని త్యజించిన భరతుడు – ఇలా ప్రతి పాత్ర ఒక ఉన్నత ప్రమాణాన్ని నెలకొల్పింది.



GSR INFO - www.gsrmaths.in www.apbadi.net

**3. ధర్మో రక్షతి రక్షిత:**

"ధర్మాన్ని మనం రక్షిస్తే, ఆ ధర్మం మనల్ని రక్షిస్తుంది" అనే సూత్రానికి రామాయణం ఒక నిలువుటద్దం. "రామో విగ్రహవాన్ ధర్మః" అంటే సాక్షాత్తు ధర్మ స్వరూపంగా కొనియాడబడ్డాడు.

**4. సామాజిక సమరసత :**

రామాయణంలో కేవలం రాజకుమారులే కాదు, గుహుడు (బోయవాడు), శబరి (గిరిజన వృద్ధురాలు), హనుమంతుడు (వానరుడు), జటాయువు (పక్షి) వంటి పాత్రల ద్వారా కులమతాతీతమైన స్నేహాన్ని, భక్తిని చాటిచెప్పారు.

**5. సార్వజనీనత :**

రామాయణం ఏ ఒక్క కాలానికో, దేశానికో పరిమితం కాలేదు. ఇది ప్రపంచవ్యాప్తంగా అనేక భాషల్లోకి అనువదించబడింది. మనిషి ఏ కాలంలో ఉన్నా, ఎలా జీవించాలో చెప్పే మాన్యువల్ లాంటిది.

**ముగింపు :**

"యావత్ స్థాస్యంతి గిరయః సరితశ్చ మహీతలే । తావద్రామాయణకథా లోకేషు ప్రచరిష్యతి ॥" అంటే, ఈ భూమిపై పర్వతాలు, నదులు ఉన్నంత కాలం రామాయణ కథ లోకంలో ప్రచారంలో ఉంటుంది. విద్యార్థులు రామాయణాన్ని చదవడం వల్ల ఒక ఉత్తమ పౌరుడిగా ఎదగడానికి అవసరమైన స్ఫూర్తిని పొందుతారు.

**20వ రోజు 11.04.2026**

బాలకాండ బోధన, వివరణ

**21వ రోజు 13.04.2026**

బాలకాండ బోధన, వివరణ

**22వ రోజు 15.04.2026**

బాలకాండ బోధన, వివరణ




**23 వరోజు 16.04.2026**

బాలకాండలోని ముఖ్యమైన పాత్రస్వభావాలు, వివరణ :

**రాముడు :** కోసల దేశ రాజైన దశరథుని పెద్ద కుమారుడు శ్రీరాముడు. పితృ వాక్య పాలకుడు. సుగుణవంతుడు. ఎన్ని ఆపదలు వచ్చినా తొణకని వాడు. ధర్మం తెలిసినవాడు. ఆశ్రిత వత్సలుడు. మాట తప్పనివాడు. భూత దయ కలవాడు. అసూయ లేనివాడు. అందగాడు. వీరుడు. ధీరుడు. తండ్రికి మాటకై 14 సంవత్సరాలు వనవాసం చేశాడు. ఏకపత్నీ వ్రతాన్ని ఆచరించి లోకానికి ఆదర్శనీయుడయ్యాడు. సోదరులపై అభిమానం కలవాడు. రావణుడు మొదలైన రాక్షసులను చంపి లోక కళ్యాణం చేశాడు.

**సీత :** జనకమహారాజుకు పుత్ర కామేష్టి యాగంలో నాగేటి చాలు దొరికిన అయోనిజ సీత. శ్రీరాముని ధర్మపత్ని. రాముని వెంట అడవులకు వెళ్ళింది. పాతివ్రత్యము, త్యాగం, సౌశీల్యం, సహనశీలం, సేవాభావం, మొదలగు ఉత్తమ గుణాలు గల మహాసాధ్వి సీతాదేవి. కష్టంలో అయినా సుఖములోనైనా పతి వెంట సతి అనే ధర్మ సూత్రాన్ని లోకానికి తెలియజేసిన ధర్మ విధురురాలు. రావణుని వంటి రాక్షసుని చెరలో ఉన్నా జంకని ధీరురాలు. భర్త పై విశేష నమ్మకం కలిగిన పతివ్రత.



GSR INFO - www.gsrmaths.in www.apbadi.net

**దశరథుడు :** దశరథుడు కోసల దేశానికి రాజు. సూర్యవంశస్థుడు. మహావీరుడు. దేవతల పక్షాన ఎన్నోసార్లు రాక్షసులతో యుద్ధాలు చేసిన వాడు. ప్రజలను కన్నబిడ్డల వలె చూసుకునేవాడు. సంతానం కోసం పరితపించాడు. పుత్రకామేష్టి యాగం చేశాడు. రామ లక్ష్మణ భరత శత్రుఘ్ను లనే నలుగురు పుత్రులను పొందాడు. రాముని ప్రాణం కంటే ఎక్కువగా అభిమానించాడు. తన భార్య కైక వరాలు కోరినప్పుడు ఇచ్చిన మాట తప్ప లేకపోయాడు. రాముడు వనవాసానికి బయలుదేరగానే ప్రాణాలు విడిచాడు.

**విశ్వామిత్రుడు :** విశ్వామిత్రుడు గాది కుమారుడు. గొప్ప ఋషి. తన వెంట కుమారులను పంపనందుకు రాజైన దశరథుని పైనే కోపం ప్రదర్శించిన కోపిష్టి. యాగ రక్షణార్థం రామలక్ష్మణులు వెంట తీసుకుని వెళ్లి ఎన్నో అస్త్ర శాస్త్రాలను నేర్పాడు. బల, అతిబల అనే మంత్రాలను ఉపదేశించాడు. సీతారాముల వివాహంలో ప్రధాన పాత్ర పోషించాడు. తాటకి మొదలైన రాక్షసుల ఆహారం చేయించిన ధీశాలి.

**లక్ష్మణుడు :** కోసల రాజు దశరథుని రెండవ కుమారుడు లక్ష్మణుడు శ్రీరాముని సోదరుడు. శ్రీరాముని యందు సాటిలేని ప్రేమ కలవాడు. రాము నీతో పాటు 14 సంవత్సరాలు అరణ్యవాసం చేశాడు. తన జీవితాన్ని రాముని సేవకే అంకితం చేసిన మహనీయుడు లక్ష్మణుడు. త్యాగం, సేవా భావం కలవాడు. సీతమ్మను తల్లిగా భావించి సేవ చేసిన ఉత్తమ సేవకుడు. ధైర్యశాలి, పరాక్రమంతుడు.

**కైక :** కేకయ దేశ రాజు కూతురు కైక. కోసలదేశ రాజు దశరథుని మూడవ భార్య. భరతుని తల్లి. శ్రీరాముని భరతుని కంటే గొప్పగా చూచినది. మంథర మాటలు విని కోరరాని కోరికలతో శ్రీరాముని అరణ్యవాసానికి కారణమైన దుష్టురాలు. చెప్పుడు మాటలు వినే మూర్ఖురాలు. భర్త మరణానికి పరోక్షంగా కారణమైన దౌర్భాగ్యురాలు.

**భరతుడు :** దశరథ మహారాజు కైకకు జన్మించిన పుత్రుడు. శ్రీరాముని తమ్ముడు. రాముని పట్ల భక్తి విశ్వాసాలు కలవాడు. తన తల్లిని క్షమించమని, నాన్న చనిపోయిన కారణంగా రాజ్యానికి వచ్చి రాజ్యపాలన చేపట్టాలని రాముని బ్రతిమాలినవాడు. రాముని తిరస్కారాన్ని శిరసావహిస్తూ శ్రీరాముని పాదుకులకు పట్టాభిషేకం చేయించాడు. రాష్ట్ర త్యాగం చేసి జటావల్కములు ధరించినాడు. అన్న కోసం తల్లిని కూడా ద్వేషించాడు.

## 24వ రోజు 18.04.2026

వాక్యాలు – రకాలు : వివరణ :

ఇందులో సాధారణంగా విధ్యర్థక వాక్యం, నిశ్చయార్థక వాక్యం, నిషేధార్థక వాక్యం, ప్రశ్నార్థక వాక్యం, అనుమత్యర్థక వాక్యం, ఆశ్చర్యార్థక వాక్యం, సామర్థ్యార్థక వాక్యం, హేత్వర్థక వాక్యం, అప్యర్థక వాక్యం, ఆశీరార్థక వాక్యం, సందేహార్థక వాక్యం వంటివి ఇస్తారు.

**విధ్యర్థక వాక్యం :** తప్పనిసరిగా చేయాలి అనే ఆజ్ఞ ఇచ్చినట్టుగా ఉండే వాక్యాన్ని విధ్యర్థక వాక్యం అంటారు.

నీవు చదువు. అలవాటును అదుపులో పెట్టుకోవాలి.

**నిశ్చయార్థక వాక్యం :** ఒకే భావాన్ని కానీ, అభిప్రాయాన్ని కానీ, సుస్పష్టంగా చెప్పడానికి ఉపయోగించే వాక్యాలు నిశ్చయార్థక వాక్యాలు. దీన్నే భావార్థక వాక్యాలు అని, నిర్దేశక వాక్యాలు అని కూడా అంటారు. నేను రేపు తప్పకుండా వస్తాను. నీవు తప్పక పాసవుతావు.



GSR INFO - www.gsrmaths.in www.apbadi.net

**నిషేధార్థక వాక్యం :** చేయవద్దు అనే అర్థాన్ని ఇచ్చే వాక్యం. ఇందులో 'వద్దు' అనే పదం ఉంటుంది.

టీవీ చూడవద్దు. అల్లరి చేయవద్దు. స్కూటరు పై పాఠశాలకు రావద్దు.

**ప్రశ్నార్థక వాక్యం :** ఒక వాక్యానికి ప్రశ్నను సూచించే అర్థం ఉంటే దానిని ప్రశ్నార్థక వాక్యం అంటారు.

నేను వేదిక మీద ఎలా ప్రవర్తించాను? అది ప్రయత్నిస్తే వచ్చేది కాదా. నీవు రాశావా.

**అనుమత్యర్థక వాక్యం :** అనుమతిని తెలియజేసే వాక్యము. ఇందులో చివరన 'వచ్చు' అనే పదం ఉంటుంది. కొన్ని సందర్భాలలో ఆ పదం లేకుండా కూడా ఉంటుంది

పిల్లలూ! మీరందరూ ఆడుకోవచ్చు. మీరు లోపలికి రావచ్చు. లోపలికి రా.

**ఆశ్చర్యార్థక వాక్యం :** ఆశ్చర్యం, సంతోషం, సంతాపం మొదలైన భావాలను వెల్లడించే వాక్యాలను ఆశ్చర్యార్థక వాక్యాలు అని అంటారు.

ఆహా! ఆ చిత్రం ఎంత బాగుందో!

భళా! ఆ సన్నివేశం చూడ ముచ్చటగా ఉంది.

**సామర్థ్యార్థక వాక్యం :** సమర్థతను తెలియజేయ వాక్యము. ఇందులో సాధారణంగా 'కలదు' అనే పదం చివర ఉంటుంది.

పాపాయి నడవగలదు. చెట్టు ఎక్కగలడు. రాజు చదవగలడు.

**హేత్వర్థక వాక్యం :** ఒక పని కావడానికి లేదా కాకపోవడానికి కారణాన్ని (హేతువును) సూచించే అర్థం ఉన్న వాక్యాన్ని హేతువార్థక వాక్యం అంటారు.

వర్షాలు కురవక పంటలు పండలేదు.

మా అన్న బాగా చదవక పరీక్ష తప్పాడు.

రైలు ఆలస్యంగా రావడం వల్ల నేను సమయానికి చేరుకోలేదు.

**అప్యర్థక వాక్యం :** వ్యతిరేక ఫలితాన్ని తెలిపే వాక్యాలు. ఇందులో ఇనా ప్రత్యయం ఉంటుంది.

వర్షాలు కురిసినా పంటలు పండలేదు. బస్సు వచ్చినా చుట్టాలు రాలేదు.


నేను బాగా చదివినా మంచి మార్కులు రాలేదు.

**ఆశీరార్థక వాక్యం :** ఆశీర్వచనాన్ని తెలిపే వాక్యం.

నీకు శుభమగు గాక. దీర్ఘాయుష్మాన్ భవ. మీకు మంచి కలుగుగాక.

**సందేహార్థక వాక్యం :** సందేహాన్ని వెలిబుచ్చే వాక్యము.

ముందు మాట్లాడిన వక్త అభిమానులు శ్రోతల్లో ఉండవచ్చునేమో. వాన వస్తుందో! రాదో!






GSR INFO - www.gsrmaths.in www.apbadi.net

**25వ రోజు 20.04.2026**

జాతీయాలు, వివరణ : పరిచిత పద్యాలు, గద్యాలపై పై చర్చ, వివరణ.

**వీధిపాలు చేయు :** ఎవరూ పట్టించుకోకపోవడం వల్ల కష్టాలు అనుభవించవలసిన సందర్భాన్ని గురించి చెప్పేటప్పుడు వీధిపాలు చేయు జాతీయాన్ని ఉపయోగిస్తారు.

**ఊపిరి పీల్చుకొను :** కష్టాల నుండి గాని, ప్రమాదం నుండి గాని తప్పించుకొని ఉపశమనం పొందడం అనే సందర్భంలో ఊపిరి పీల్చుకొను అనే జాతీయాన్ని ఉపయోగిస్తారు.

**సానబట్టు :** విషయ పరిజ్ఞానం పెంచుకోవడం అనే అర్థంలో సానబట్టు అనే జాతీయాన్ని ఉపయోగిస్తారు.

**ఏ పుట్టలో ఏముందో :** ఎవరిలో ఎలాంటి ప్రతిభ ఉందో తెలియదు అనే అర్థంలో ఏ పుట్టలో ఏముందో అనే జాతీయాన్ని ఉపయోగిస్తారు.

**నేల చూపులు చూడడం :** చేసే పని మీద సరైన అవగాహన లేదు అని చెప్పే సందర్భంలో నేల చూపులు చూడడం అనే జాతీయం ఉపయోగిస్తారు.

**అంగలార్చు :** అతిగా ఆశపడడం, భయంతో ఏడవడం వంటి ప్రతికూలార్థంలో అంగలార్చు అనే జాతీయాన్ని వాడుతారు.

**వెన్ను చూపు :** పారిపోవు అని అర్థంలో వెన్నుచూపు అనే జాతీయాన్ని వాడుతారు.

**ఉగ్గుపాలతో పెట్టు :** చిన్నప్పటి నుంచి పరిచయం చేసిన అలవాటును చెప్పే సందర్భంలో ఉగ్గుపాలతో పెట్టు అనే జాతీయాన్ని వాడుతారు.

**చేయి తిరుగు :** ఏదైనా పని చేయడంలో నైపుణ్యాన్ని కలిగి ఉండటాన్ని తెలిపే సందర్భంలో చేయి తిరుగు అనే జాతీయాన్ని వాడుతారు.

**చేజారి పోవు :** చేతికి దొరికిన దాన్ని కోల్పోయిన సందర్భాన్ని చెప్పడానికి చేజారి పోవు అనే జాతీయాన్ని వాడుతారు.

**చీకు చింతాలేని :** కష్టాల ఆలోచన లేదని చెప్పే సందర్భంలో చీకూ చింతలేని అనే జాతీయాన్ని వాడుతారు.

**మూల బీజం :** ఒక పని జరగడానికి ఆధారాన్ని, కారణాల గురించి చెప్పే సందర్భంలో మూల బీజం అనే జాతీయాన్ని ఉపయోగిస్తారు.

**గుసగుసలు :** రహస్యంగా మాట్లాడుకోవడాన్ని గురించి చెప్పే సందర్భంలో గుసగుసలు అనే జాతీయాన్ని వాడుతారు.

**మారు మ్రోగు :** ప్రతిధ్వనించు, అందరూ మాట్లాడుకొను అనే సందర్భంలో మారుమ్రోగు అనే జాతీయాన్ని వాడుతారు.

**మనసులో ముల్లు :** మనసులో ఆవేదన, అధికమైన బాధను గురించి తెలిపే సందర్భంలో మనసులో ముల్లు అనే జాతీయాన్ని ఉపయోగిస్తారు.

**కళ్ళు కాయలు కాచు :** ఎదురుచూసి అలసిపోవు అని అర్థంలో కళ్ళు కాయలు కాచు అనే జాతీయాన్ని వాడుతారు.

**చెవికోసుకొను :** శ్రద్ధగా విను అనేఅర్థంలో చెవి కోసుకొను అనే జాతీయాన్ని వాడుతారు.

**కడుపులో పెట్టుకొను :** జాగ్రత్తగా పెంచు ఆదరించు అనే అర్థంలో కడుపులో పెట్టుకొను అనే జాతీయాన్ని వాడుతారు.

**చర్మం చెప్పులు కుట్టించు :** కృతజ్ఞతలు చూపు అనే అర్థంలో చర్మం చెప్పులు కుట్టించు అనే జాతీయాన్ని వాడుతారు.

**చెవిటి వాని చెవిలో శంఖం ఊదినట్లు :** చెప్పిన మాట వినని మూర్ఖుల గురించి చెప్పే సందర్భంలో చెవిటి వాని చెవిలో శంఖం ఊదినట్లు అనే జాతీయాన్ని వాడుతారు.



GSR INFO - www.gsrmaths.in www.apbadi.net

**చెవినిల్లు కట్టుకొని పోరు :** ఒక విషయాన్ని పదే పదే చెప్పే సందర్భంలో చెవినిల్లు కట్టుకొని పోరు అనే జాతీయాన్ని వాడుతారు.

**గతజల సేతు బంధనం :** సమయం దాటిపోయిన తర్వాత ప్రయత్నాలు మొదలు పెట్టే సందర్భంలో గత జల సేతు బంధనం అనే జాతీయాన్ని ఉపయోగిస్తారు.

**అగస్త్యభ్రాత :** పేరు తెలియని వారి గురించి చెప్పే సందర్భంలో అగస్త్యభ్రాత అనే జాతీయాన్ని ఉపయోగిస్తారు.

**సుగ్రీవాజ్ఞ :** తిరుగులేని ఆదేశం ఇవ్వడం అనే సందర్భంలో సుగ్రీవాజ్ఞ అనే జాతీయాన్ని వాడుతారు.

**శ్రీరామరక్ష :** శ్రీరాముని ఆశీస్సులు ఉంటే ఏ ఆపదలు రావు, రక్షణగా ఉండడం అని చెప్పే సందర్భంలో శ్రీరామరక్ష అనే జాతీయాన్ని వాడుతారు.

**కబంధహస్తాలు :** గట్టిగా పట్టుకోవడం, విడిపించుకోవడానికి వీలుకాని పట్టు, దుర్మార్గపు పట్టు అని చెప్పే సందర్భంలో కబంధ హస్తాలు అనే జాతీయాన్ని వాడుతారు.

**భగీరథ ప్రయత్నం :** ఎన్ని అడ్డంకులు ఎదురైనా పట్టుదలతో కార్యాన్ని సాధించే సందర్భంలో భగీరథ ప్రయత్నం అనే జాతీయాన్ని వాడుతారు.

**బూడిదలో పోసిన పన్నీరు :** చేసిన పనికి ఫలితం లేదు అని చెప్పే సందర్భంలో బూడిదలో పోసిన పన్నీరు అనే జాతీయాన్ని వాడుతారు.

**గుండెల్లో రాయి పడడం :** భరించలేని బాధలు కలగడం, వినరాని వార్తలు విన్న సందర్భంలో గుండెల్లో రాయిపడడం అనే జాతీయాన్ని వాడుతారు.

**అగ్నికి ఆజ్యం పోయడం :** చాడీలు చెప్పడం, తగాదా పెంచే విధంగా మాట్లాడే సందర్భంలో అగ్నికి ఆజ్యం పోయడం అనే జాతీయాన్ని వాడు తారు.

**పిడుగుపాటు :** పిడుగులు పడడం, విని తట్టుకోలేని విషయం తెలిసినప్పుడు కలిగే బాధను గురించి చెప్పే సందర్భంలో పిడుగుపాటు అనే జాతీయాన్ని వాడుతారు.

**చూసి రమ్మంటే కాల్చి రావడం :** చెప్పిన పనితో పాటు దానికి అనుబంధమైన పనులు కూడా చేసే సందర్భంలో చూసి రమ్మంటే కాల్చి రావడం అనే జాతీయాన్ని వాడతారు.

**నీరుగారిపోవు :** ఏదైనా సమస్యను ఎదుర్కోలేని పరిస్థితిని తెలియజేసే సందర్భంలో నీరుగారిపోవు అనే జాతీయాన్ని వాడతారు.


**26వ రోజు 21.04.2026**

ముగింపు పరీక్ష (మొత్తం అంశాలు).

**28వ రోజు 23.04.2026**

ముగింపు

పరీక్ష ఫలితాల విశ్లేషణ – మార్గదర్శనం.






GSR INFO - www.gsrmaths.in www.apbadi.net